"బాణం" మార్కు తిర్పూరం బిళ్లలు మరియు "రెయిన్‌బో" "RAIN BOW" అతిసువాసన గల అగరుబత్తీలనే ఎల్లప్పుడు వాడండి.
Manufactured by:—
ANUPAMA INDUSTRIES,
12-14 Kazi Sayed St., Bombay-9.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 124

విజయవాడ, మంగళవారం 3-8-1965 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 8 పైసలు

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: Texmotor
TEXMO

ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కురోడ్, విజయవాడ-1

డిసెంబరులోగా హైదరాబాదు, సికింద్రాబాదులలో రేషనింగ్

ఢిల్లీనుంచి రాగానే ముఖ్యమంత్రి వెల్లడి: త్వరలో వివరాల తయారీ

విజయవాడ లాంటి పట్టణాలలో రేషనింగ్ అమలుకు ఏడాది పట్టవచ్చు

"నిరుటికన్నా కొంత తక్కువగా ఎరువుల సరఫరా: రాష్ట్రీనాల్గవ ప్రణాళిక 700 కోట్లకు తగ్గను"

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 2:

"డిసెంబరులోగా హైదరాబాదు సికింద్రాబాదు నగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్ అమలు చేస్తాము. ఇందుకు సంబంధించిన వివరాలు తయారుచేయవలసి ఉన్నది. పట్టణాలలో కొనుగోలు శక్తి హెచ్చుగా వున్నందున 3 లక్షల జనాభాకు పైబడివున్న పెద్ద పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగ్ పెట్టాలని తీర్మానించారు" అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ ఢిల్లీ నుంచి విమానంలో తిరిగి వచ్చిన తరువాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

విజయవాడవంటి నగరాలలో ఈ రేషనింగ్ అమలుజరిగే విషయం ఏడాది పైమాటే అని కూడా ఆయన వెల్లడించారు.

"వాస్తవంగా దేశంలో ఆహారధాన్యాలు తగినంతగా లేకపోలేదు. వాటిని సక్రమంగా పంపిణీ చేయవలసి వున్నది. మనిషికి 14 అవున్సులు కూడా ఇవ్వవచ్చు.

"ముందు కొనుగోలుశక్తి హెచ్చుగావున్న పెద్దపట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగ్ పెట్టాలని ముఖ్యమంత్రుల సమావేశంలో తీర్మానించబడింది. తక్కువ రాష్ట్రాలలో ఇచ్చే 12 అవున్సుల రేషనులో విధిగా 8 అవున్సులు బియ్యం వుండాలని కోరాం"ని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ రేషనింగ్ అమలుకయ్యే వ్యయాన్ని కేంద్రం మరించడానికి ఒప్పుకొన్నదని, పట్టణాల బయట కట్టుబాట్లు కూడా వారే చూస్తారని ఆయన అన్నారు.

ఎరువులు కూడా తగినంతగా రావడం లేదని తాము కేంద్రానికి తెలిపామని, క్రిందటి ఏడాది వచ్చినంత కాకపోయినా, ఈ ఏడు కొంచెంతక్కువగా అయినా ఎరువులు వస్తాయని, ఆహారధాన్యాలతోపాటు అని కూడా

(మిగతా 3 వ పేజీలో)

వృద్ధాప్య పింఛనులు

ప్రభుత్వానికి సభాపతి సలహా

హైదరాబాదు, ఆగస్టు 2: రాష్ట్రంలో జూన్ మాసంవరకు ఇవ్వవలసివున్న వృద్ధాప్య పింఛనులను వెంటనే ఇప్పించేందుకు తక్షణం ఉత్తర్వులు జారీ చేయించమని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసన సభలో సంబంధిత మంత్రిని కోరారు.

శాసన సభ సమావేశాలు ముగిసేలోగా పింఛనులకు సంబంధించిన వివరాలన్నీ కూడా సభ్యులకు అందజేయవలసిందని కూడా సభాపతి మంత్రిని కోరారు.

మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ఈ విషయాన్ని విచారించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వృద్ధాప్య పింఛనులను అందజేయడంలో విపరీతముగ ఆలస్యం జరుగుతున్నదని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు రాదలుస్తామని శ్రీ బి. రామదేవ్ నేడు శాసన సభలో ఒక సావధాన తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ ఆలస్యానికి కారకు లెవరో తెలుసుకొని, వారిపై కఠిన చర్య తీసుకోవలసిందని కూడా సభాపతి మంత్రిని కోరారు.

జూలై 28 వ తేదీన భారత ప్రధాని శ్రీ శాస్త్రికి బెల్‌గ్రేడ్ గౌరవ పౌరసత్వం ఇచ్చారు. బెల్‌గ్రేడ్ మేయర్ గౌరవ పౌరసత్వ పత్రాన్ని శ్రీ శాస్త్రికి అందజేస్తున్నారు.

పెకింగ్, హనోయ్‌లతో నాసర్ దౌత్యానికి శాస్త్రి, టిటో అభ్యర్థన

కైరో, ఆగస్టు 2:

వియత్నాం సమస్యా పరిష్కారానికి పెకింగ్, హనోయ్ ప్రభుత్వాల మరతు లేమిటో తెలుసుకోవలసిందిగా, ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌ను, భారత ప్రధాని శ్రీ శాస్త్రి, యుగోస్లావియా అధ్యక్షుడు టిటో అభ్యర్థిస్తున్నట్లు కైరో పత్రిక 'అల్ అహ్రాం' నేడు ప్రకటించింది.

శ్రీ శాస్త్రి, శ్రీ టిటో గత వారంలో జరిపిన చర్చలలో ఈ నిర్ణయం గైకొన్నట్లు కూడా ఆ పత్రిక పేర్కొన్నది.

చైనా, ఉత్తర వియత్నాం ప్రభుత్వాలను సంప్రదించి వారు సూచించే ప్రాతిపదిక ఏమిటో తెలుసుకోవలసిందని శ్రీ శాస్త్రి, శ్రీ టిటో నాసర్‌ను కోరినట్లు ఆ పత్రిక పేర్కొన్నది.

బెల్‌గ్రేడ్ నుంచి ఢిల్లీకి తిరిగి వెడుతూ కైరోలో ఆగిన సమయంలో ఐక్య అరబ్ రిపబ్లిక్ ఉప ప్రధాని మహమ్మద్ ఫాజీతోజరిపిన చర్చలలో, ఈ అభ్యర్థనను శ్రీ నాసర్‌కు తెలియజేయవలసిందని శ్రీ శాస్త్రి కోరినట్లు "అల్ అహ్రాం" పేర్కొన్నది.

ఈ విషయం పైననే శ్రీ టిటోకూడా శ్రీ నాసర్‌కు లేఖ వ్రాయనున్నట్లు ఆ పత్రిక పేర్కొన్నది.

భద్రతామండలి వర్గాల సమాలోచనలు

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 2: వియత్నాం యుద్ధాన్ని పరిష్కరించేందుకు సమాలోచనలు సాధ్యమేమో పరిశీలించేందుకై భద్రతామండలి శాశ్వతేతర సభ్యులు అనధికార చర్చలు ప్రారంభించనున్నారు.

వియత్నాం సమస్యపై భద్రతామండలిచర్చ వల్ల ప్రయోజనం కంటే హానే అధికమేమో అనే సంశయాన్ని ముందుగా వారు తొలగించుకోవలసి వున్నది.

వియత్నాం సమస్యను భద్రతా మండలిలో ప్రవేశ పెట్టే విషయమై మలేసియా, జోర్డాన్‌లు కొంతకాలం క్రితం రష్యా అమెరికాలకు సూచించాయని, ఆ రెండు దేశాలు అప్పట్లో విముఖతనే వ్యక్తపరిచాయనీ తెలుస్తున్నది.

ఇప్పుడు రష్యా వైఖరి ఏమిటో మరింత అస్పష్టంగా వున్నది. అమెరికా అధ్యక్షుడు మాత్రం గత వారం చేసిన ప్రకటనలో భద్రతామండలి జోక్యం వల్ల తమ సమ్మతిని స్పష్టంగా వ్యక్త పరిచారు.

యుద్ధవిరమణకు జాంబియా, ఇథియోపియాల విజ్ఞప్తి

లుసాకా, ఆగస్టు 2: వియత్నాంలో యుద్ధాన్ని విరమించి చర్చలు జరపవలసిందిగా ఉభయ పక్షాల వారికి ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసి, జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కాండా విజ్ఞప్తి చేశారు.

జాంబియాలో హెయిలీ సెలాసి పర్యటన సమాప్తి సందర్భంగా వెలువడిన సంయుక్త ప్రకటనలో వారు పై విధంగా విజ్ఞప్తి చేశారు.

దక్షిణ రొడీషియా ఆఫ్రికన్ జాతీయ వాదుల అనైక్యత పట్ల వారు తమ విచారాన్ని వ్యక్తపరిచారు.

వియత్నాంలో యుద్ధాన్ని ఆపివేయాలని యాభై స్వతంత్ర దేశాలు ప్రతిపాదన చేసే పక్షంలో కలిగే పరిణామాలన్నిటికీ బ్రిటన్ బాధ్యత వహించవలసి వస్తుందని వారు హెచ్చరిక చేశారు. అలా చెయడమంటే 1910లో దక్షిణాఫ్రికాకు స్వాతంత్ర్య ప్రదానం చేసి నప్పటి తప్పిదాన్ని పునరావృతం చేయడమే అని వారు అన్నారు.

విస్తరణాధికారి, గ్రామ సేవకుల సిఫారుసులపై ఎరువుల సరఫరా

వ్యవసాయమంత్రి బలరామిరెడ్డి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 2:

సహకార సంఘాలు ఎరువులను కొనుగోలు మాత్రమే చేయాలని, రైతులకు సరఫరా చేసే విషయం సమితి విస్తరణాధికారి, గ్రామ సేవకులు ఎకరాకు ఎంత సరఫరా చేయవలసినదీ నిర్ణయిస్తే, అలా సక్రమంగా చేయాలని ప్రభుత్వం ఒక ఉత్తరువును ఇటీవలే జారీ చేసిందని వ్యవసాయ మంత్రి శ్రీ బలరామ రెడ్డి నేడు శాసన సభలో ప్రకటించారు.

పైన వివరించిన ఉద్యోగులు నిర్ణయించకుండా, వేరెవ్వరికీ ఎరువులను సహకార సంఘాలు సరఫరా చేయరాదని ప్రభుత్వం గట్టిగా హెచ్చరించిందని కూడా వ్యవసాయ మంత్రి వివరించారు. అందువల్ల రైతులకు ఎరువుల సప్లయికి ప్రభుత్వం కావలసిన చర్యలు తీసుకుంటూనే వున్నదని అన్నారు.

ఎరువుల కొరత సమస్యపై శ్రీయుతులు మైసేని లక్ష్మణస్వామి, ఎన్. మోహనరావు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానం చెబుతూ వ్యవసాయ మంత్రి ఈ సంగతి చెప్పారు.

ఎరువుల కొరత సమస్య రాష్ట్రంలో రైతులను కలత పెడుతున్నదని మంత్రి అన్నారు. 1961—62 సంవత్సరంలో 2,34,441 టన్నులు, 1962—63లో 3,67,345 టన్నులు, 1963—64లో 4,12,406 టన్నులు, 1964—65లో 3,51,701 టన్నుల ఎరువులను కేంద్రం ఆంధ్ర ప్రదేశ్‌కు సరఫరా చేసిందని, ఈ సంవత్సరం పంపిన కోటా చాలా తక్కువగా వున్నదని వ్యవసాయ మంత్రి చెప్పారు. వర్షాలు ఆలస్యమైనందున పైరులు వేసే కార్యక్రమం కూడా ఆలస్యమైనందున, ఉత్పత్తి అధికంగా తగ్గే ప్రమాదం వున్నదని మంత్రి చెప్పారు. ఇటువంటి పరిస్థితిలో ఎరువులను శీఘ్రంగా సరఫరా చేయక పోతున్నందుకు ఆయన తమ వివారాన్ని వ్యక్తం చేశారు.

ఎకరాకు 50 పౌండు ఎరువు కావలసి వుంటుందని, కాని ప్రస్తుతం మూడు కిలో గ్రాముల కూడా లభించని పరిస్థితి ఏర్పడిందని కూడా వ్యవసాయ మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో అధికారులకు ఈ విషయమై సవివరంగా తగిన ఏర్పాట్లు చేస్తామని అన్నారని కూడా వెల్లడించారు.

రాష్ట్రంలో వున్న ఎరువుల ఫ్యాక్టరీలకు కావలసిన ముడి పదార్థాలు సరిగా అందజేయాలని కూడా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని, ఇతర రాష్ట్రాలకు ఎంతెంత ఎరువులు సరఫరా జరిగినదో వివరాలు కూడా యివ్వమని అడిగామని కూడా శ్రీ బలరామ రెడ్డి చెప్పారు. రాష్ట్రానికి అదనంగా వెంట వెంటనే ఎరువులు సరఫరా చేయక పోతే, ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఆహార ధాన్యాలు ఇతర రాష్ట్రాలకు పంపనీ దేదులేదని కేంద్రానికి కచ్చితంగా చెప్పడం జరిగిందని కూడా తెలియజేశారు.

సావధాన తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ లక్ష్మణ స్వామిగారు, రైతులు తమ భవిష్యత్తు ఏమిటోనని ఆదుర్దా పడుతున్నారని, వారం పదిరోజులలో వీలైనన్ని ఎరువులను సరఫరా చేసేందుకు ముందు చర్యలు తీసుకోవాలని కోరారు.

యూరియా కొరత

'యూరియా' ఎరువులు ఆహార ధాన్యాల కరువుకు తొలిగించేందుకు మాత్రమే ఉపయోగించాలని, ఆహార పంట క్రిందకు రని పుగాకు, చెరుకు లాంటి వాణిజ్య పంటలకు ఇచ్చే వీలులేదని లోగడ ప్రకటనలు చేశారు. కాని ఇప్పుడు చల్లపల్లి, ఉయ్యూరు సంచదార మిల్లులకు 'యూరియా' ఎరువుల

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్ర రైతుకు "ఉద్యాన్ పండిట్"

న్యూఢిల్లీ, ఆగస్టు 2: మామిడిపళ్ళ తోటల పెంపకంలో 1965 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైతు శ్రీ జె. సుధీర్ రెడ్డికి "ఉద్యాన్ పండిట్" బిరుదు లభించింది.

ఈ పోటీ దేశవ్యాప్తంగా జరిగింది. నల్గొండజిల్లాలోని నగరం బ్లాకులోని ఎర్రపాడులోగల ఆయన మామిడిపళ్ళతోటను పోటీకి వచ్చినవాటితో అత్యుత్తమంగా ఎన్నిక చేశారు.

బంగారుపూత పూయబడిన ఒక వెండి పతకం శ్రీ రెడ్డికి బహూకరిస్తారు. మామిడి పళ్ళ తోటల పెంపకంలో "ఉద్యాన్‌పండిట్" బిరుదు ఆయనకు యిస్తారు. ఇదిగాక 5 వేల రూపాయలు విలువగల ప్రభుత్వబాండ్లను గూడ ఆయనకు బహూకరిస్తారు.

భారత్‌లో సిక్కులకు స్వతంత్ర ప్రతిపత్తి

మాస్టర్ తారాసింగ్ కోర్కె

న్యూఢిల్లీ, ఆగస్టు 2: భారతదేశంలో సిక్కులకు స్వయం నిర్ణయ రాజకీయ ప్రతిపత్తి వుండాలని మాస్టర్ తారాసింగ్ కోరారు.

ఈ లక్ష్యసాధనకై తాను చట్టబద్ధమైన చర్యలన్నింటిని కొనసాగించగలనని పత్రికా విలేఖరులు సమావేశంలో ప్రసంగిస్తూ, మాస్టర్ తారాసింగ్ అన్నారు. ఈ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణకై తాను ప్రయత్నించగలనని, దీనికి బహుశా ఒక నెల రోజులు పట్టవచ్చునని ఆయన వివరించారు.

సిక్కులకు స్వయం నిర్ణయాధికారం కొరకు తాము తీసుకొనదగు చర్యపై ఒక నిర్ణయం తీసుకోనేముందు పాకిస్తాన్‌లోని నాన్‌కానాసాహెబ్ యాత్రకు వెళ్లేందుకు భారత ప్రభుత్వానికి దరఖాస్తుపెట్టుకొంటానని, షేక్ అబ్దుల్లాపై తీసుకొన్నచర్యనలతరువాత చర్యతీసుకోకుండా వుండగలమని ప్రభుత్వం హామీయిస్తేనే తాను పాక్ యాత్రను చక్రమించగలనని ఆయన అన్నారు.

14 రాష్ట్ర ప్రభుత్వాలచే 101 కోట్లు ఋణసేకరణ

—రిజర్వుబ్యాంకు ప్రకటన

బొంబాయి, ఆగస్టు 2:

మొత్తం 101 కోట్ల రూపాయల మేరకు ఋణాలను సేకరించాలన్న 14 రాష్ట్రాల ఋణసేకరణ కార్యక్రమాన్ని రిజర్వు బ్యాంకు నేడు ప్రకటించింది.

రాష్ట్రాలు సేకరించే ఋణాలపై అయిదువేల శాతం వడ్డీని ఇస్తారు. ఋణ సేకరణ ఈ నెల 23 వ తేదీన ప్రారంభమై 28 వ తేదీనకాని అంటే మనపే కాని పూర్తయిపోతుంది.

అన్ని రాష్ట్రాలకన్నా మహారాష్ట్ర ఎక్కువ ఋణాన్ని 15 కోట్లదు సేకరిస్తుంది. మద్రాసు— 14 కోట్లను, ఉత్తర ప్రదేశ్ 10 కోట్లను సేకరిస్తుంది.

మహారాష్ట్ర, గుజరాత్‌లలో ఋణ పత్రాలను వాటి పైన విలువకు సమానంగా అమ్ముతారు. కాని, ఇతర రాష్ట్రాలు మాత్రం 1 శాతం వరకూ తగ్గించి అమ్ముతారు.

ఈ ఋణాలను 12 సంవత్సరాల తర్వాత (1977 లో) తిరిగి చెల్లిస్తారు. అయితే ఈ ఋణాలపై వడ్డీని ఆరు మాసాలకొకసారి (ఫిబ్రవరి 23, ఆగస్టు 23) చెల్లిస్తారు. ఈ ఋణాలపై వడ్డీకి అదాయపు పన్ను వుండదు.

గత ఏడాది, 13 రాష్ట్రాలు మొత్తం 100 కోట్లు సేకరించాలని యత్నించి 107 కోట్లు సేకరించగలిగాయి. ఇదివరలో ఎప్పుడు ఇప్పుడు కూడా సేకరించ గల్గుతున్న మొత్తాలకు మించి 10 శాతం వరకు హెచ్చు ఋణాలను సేకరించే అవకాశాన్ని పక్కనుంచడం జరిగింది.

ఆంధ్ర 12 కోట్లనుంచి 9 కోట్లకు దిగిపోయింది. పశ్చిమ బెంగాల్ 7 నుంచి 5 కోట్లకు దిగిపోయింది. కాని మహారాష్ట్ర మాత్రం 1 కోటి రూపాయలు ఎక్కువగా 15 కోట్ల వరకు ఋణాలను సేకరిస్తుంది. గత సంవత్సరంలో మార్కెట్‌లో లేనిసంబంధ ఈ సంవత్సరం 5 కోట్లు సేకరిస్తామని ముందుకు వచ్చింది.

జర్మనీ కొంగురాణి ముక్కు విరిగిపోయి లహరం సంపాదించుకోలేక అలసటిస్తున్న స్థితిలో అల్యూమినియంతో చేసిన నకిలీ ముక్కును అధునిక శస్త్రచికిత్స సహాయంతో అతికించి ఆకలి మరణంనుండి రక్షించారు.

అతి తక్కువధరకు బాలెట్ పెట్టెల అమ్మకం

శాసనసభలో సభ్యుల తీవ్ర విమర్శ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2: లత్విన్ ఉక్కు బాలెట్ పెట్టెలను కొనుగోలు ధరల కన్నా అతి తక్కువకు అమ్మినందుకు, నేడు శాసనసభలో పలువురు కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

బాలెట్ పెట్టెలను జంటనగరాలలో ఒక ప్రైవేటుసంస్థ (ఎస్.హెచ్.కె అండ్ ఇండస్ట్రీస్ హైదరాబాద్)కి 63 పైసల చొప్పున, రాష్ట్రంలోని యితర కేంద్రాలలో 61 పైసల చొప్పున అమ్మామని, ఈ పెట్టెలను 1951 సంవత్సరంలో రు 5.19 పైసలకే కొనుగోలు చేసామని, ముఖ్యమంత్రి తరపున న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ జె. వెంగళరావు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కేంద్ర స్టోర్సు కొదుగోలు శాఖ చెందర్సునుపిలిచి ఈ అమ్మకం చేసిందన్నారు.

ప్రభుత్వానికి నష్టదాయకమైన రీతుకి వాటిచెందుకు అమ్మారని, మంత్రి సమాధానం యిచ్చిన వెంటనే, పలువురు సభ్యులు లేచి ప్రశ్నించారు.

ఎన్నికల సంఘం అపెట్టెలు సరైన స్థితిలో లేనీ అమ్మెయ్యమని సలహా యిచ్చిందని మంత్రి సమాధానం చెప్పారు. పెట్టెలను యిప్పు డీయటానికి వీలుపట్లు కనుగొన్నామన్నారు. చిన్న మరమ్మత్తులు చేయగలిగే అవకాశం ఉన్నదేమో ప్రభుత్వం పరిశీలించిదని, అందుకు అవకాశం లేనందున, పెట్టెలను తేలికగా తెరిచే వీలున్నందున, సంఘం వాటిని అమ్మి వేయమని సూచించిందన్నారు. వాణిజ్య పరిశ్రమల శాఖ డైరెక్టరుతో సంప్రదించిన తర్వాతనే అమ్మకం జరిగిందన్నారు.

మూడు చెందున్ను మాత్రమే వచ్చాయనీ, వాటితో ఎస్.హెచ్.కె అండ్ఇండస్ట్రీస్ వారికి పెద్ద తైదందున దానిని ఆమోదించామని మంత్రి చెప్పారు. చెందర్సును తిరిగి పిలిచే యోచనం లేదని ప్రభుత్వం భావించిందన్నారు.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, ఆగస్టు 2:

ప్రారంభం ధర	29.75
ముగింపు ధర	29.75

ఇండోర్ అల్లర్లలో 50 మందికి గాయాలు

సైనికాధికారులకు హెచ్చరిక: కిచ్

ఒప్పందంపట్ల నిరసన ప్రదర్శనల పరిణామం

ఇండోర్, ఆగస్టు 2:

అల్లరిమూకలు రువ్విన రాళ్ల మూలంగా పలువురు పోలీసు అధికారులుసహా కనీసం 50 మంది వ్యక్తులు గాయపడిందరిమిలా నేటి రాత్రి ప్రొద్దుపోయాక ఈ నగరంలో సైనికాధికారులకు హెచ్చరిక చేయటం జరిగింది.

దుర్వ్యవస్థకాండలో కొందరికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

రాత్రి 11 గంటల సమయంలో కూడా అల్లరిమూకలు ఇంకా పోలీసులతో దాగుడుమూతలు ఆడుతున్నారా అన్నట్లు సందులు గొందులలో అప్పుడప్పుడు తిరుగుతూ రాళ్లు, సీసాలు విసురుతున్నారు.

ఈ దుర్వ్యవస్థకాండ జరిగిన చోట్లలో కేంద్రీకృతం అయింది. కర్ఫ్యూ విధించి ఇటీవలి కుదిరిన పౌరసమితి ఒప్పందం పట్ల నిరసన తెల్పేందుకు నిషేధాజ్ఞలను ధిక్కరిస్తూ, జరిపిన జనసమూహం పట్టణశాఖవారు ఫ్యూడ్ ఏర్పాటు చేసిన జిరంగసభకు వాయిస్ పేలుడు జరిగి నలుగురు గూడారు.

పట్టణ జనసంఘం అధ్యక్షుడు శ్రీ సిన్‌గల్‌సహా 17 మంది జనసంఘ కార్యకర్తలను పోలీసులు నిర్బంధించిన అనంతరం జనం రాళ్లురువ్వటం ప్రారంభించారు. విషేధపు తుత్తర్యాలను ఎదుర్కొన్న పార్టీ నేడు అంత్రక్రమించిందని శ్రీ సిన్‌గల్ విమర్శించారు.

నేటి సంఘటనలలో తీవ్రంగా గాయపడిన సుమారు 12 మందిని ఆస్పత్రిలో చేర్చారు.

దుర్వ్యవస్థకాండను గురియైన రాజవాడా చౌక్, యశ్వంత్‌రోడ్డు, జవహర్‌మార్గ్‌లను పత్రికా విలేఖరులు చూచివచ్చారు.

ఆ ప్రాంతమంతా పెద్ద పెద్ద రాళ్లు చెల్లాచెదరుగా పడివున్నాయి.

ఎత్తికా విలేఖరులు తిరిగిన పోలీసువాన్ మీటమీదా రాళ్లు పడ్డాయి.

రాత్రరాతికి గాయపడిన ఒక మేజిస్ట్రేట్ కొందరుపోలీసు అధికారులు మంటలు రాపటం విలేఖరులు చూచారు.

నేటి రాత్రి 11—30 గంటల సమయం 20మందిని అరెస్టుచేయడం జరిగింది.

అంతకు మునుపు అల్లరి మూకలు రవాణా సంస్థకు చెందిన ఒక బస్సుమీద దాడిచేసి డ్రైవరును, కండక్టరును తీవ్రంగా గాయపరచారు. వీరు చేరవేసే ఒక వాహనంపై రాళ్లు రువ్వారు. ఒక కానిస్టేబులుసహా పైలట్‌మోటరు నుంచి క్రిందికి లాగివేసి కొట్టారు. మరొక చోట ఒకబస్సు కండక్టర్‌పై దెబ్బ వేసి దోచుకున్నారు.

ఆంధ్ర రైతుకు "ఉద్యాన్ పండిట్"

భద్రతామండలి వర్గాల సమాలోచనలు

కేంద్రపాలిత దీవుల్లో భూమిశిస్తు చట్టం

రాష్ట్రపతి చేరికి

కాలికట్, ఆగస్టు 2: లక్షదీవి, మినికాయ్ అమీందీవి ద్వీపాలను కలిపి భూమిశిస్తు కమిటీచట్టం (1964)ను నేడు రాష్ట్రపతి జారీచేశారు. లక్షదీవుల కేంద్ర పరిపాలనాధికారి విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయం తెలియజేశారు.

ఇంతకుముందు ఈ దీవులలో భూమిశిస్తు, కమతాలు నమోదైన శాసనం లేదు. ఈ దీవులలో యిప్పటికీ అమలులోవున్న వివిధ పద్ధతులస్థానే ఇది అమలులోకి వస్తుంది.

మామూలు మార్గంలో బి. టి. ఎక్స్‌ప్రెస్ ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 2—ధోపాల్—మధ్య రైలు మార్గానికి కలిగిన నష్టం సరిచేయటం పూర్తిఅయినందున సంగమవారం నాగ్పూర్‌నుంచి జబల్‌పూర్ నుంచి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ మామూలు మార్గంలో ప్రయాణం చేస్తుందని రైల్వే బోర్డు ప్రకటన తెల్పుతోంది.

కంపెనీ సమావేశం :

ది టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లి॥

ఛైర్మన్ స్టీల్ మెంటు

టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, ఛైర్మన్ శ్రీ జె ఆర్ డి టాటావారి ఈ రోజు స్టీల్ మెంట్‌లో 1965 మార్చి 31 వ తేదీతో అంతమైన సాలుయందు కంపెనీ నిర్వహించిన విధానమును వివరించియున్నారు ఈ స్టేట్ మెంటు కాపీలు కంపెనీ వాటాదారులకందరికి అందజేయబడినవి ఈ కంపెనీ వార్షిక సామాన్య సర్వసభ్య సమావేశము 1965 ఆగస్టు 26 వ తేదీ గురువారం సాయంత్రం 4-30 గంటలకు, బిర్లా మాతుశ్రీ సభాగార్, 19, మెరైన్ లైన్స్, బొంబాయి-1 యందు జరుపబడును

సభ్య మహాశయులకు—

స్టీలు ఎక్స్పోర్టుయందు వెలువడిన కొన్ని నిరాశాకర వార్తలవలన, ఈ ఏడాది గత ఏడాదికంటే ఎక్కువ డివిడెండు రాగలదని కొందరు సభ్యులు భావిస్తున్నారనే విషయము వారు తెలియు. ఇప్పుడు డైరెక్టర్ల రిపోర్టును, అందుకు అనుబంధమైన లెక్కలను చదువుకొన్న తర్వాత స్టీలు ఎక్స్పోర్టువారి ఊహాగానములు సరియైనవనిగాను, పంపక మునకున్న లాభములను ఆధారరహితమైన పద్ధతిలో లెక్కకట్టినవనియు, కంపెనీ సభ్యులు తెలుసుకొనగలరని నేను గట్టిగా నమ్ముచున్నాను.

2. రెవ్యూలో ఉన్న సాలునందు కీలకంపెనీ ఎంతో అభివృద్ధి చెందియున్నను, గత ఏడాదికంటే ఈ ఏడాది ఉత్పత్తిద్వారాను, ఉత్పత్తిఖర్చుద్వారా అధిక లాభములు వచ్చియున్నను, పెట్టు డిప్రిసియేషన్, పెట్టుబడులపై వడ్డీలు మరియు ప్రభుత్వమునుండి స్పెషల్ అడ్వాన్సుగాపొందిన రు. 10 కోట్లను చెల్లించవలసిన ప్రత్యేక టేటాయింపుల వలన గత ఏడాదికంటే యీ ఏడాది అధికమునగా వచ్చిన లాభములలో అధికభాగము అటువైపు చేరిపోయింది. దీని ఫలితముగా గత సాలుకంటే ఈ ఏడాది పంచవలసిన లాభములు మొత్తం రు. 3 కోట్లు తగ్గిపోయిందికాబట్టి, అధిక డివిడెండ్లు రాగలవని సభ్యులు అనుకొనడం ఆధారరహితమైన వూహాగానములే.

3. గత ఏడాది రు. 2.70 కోట్లు నిలిపి పెట్టిన వన్నులకై కేటాయింపబడినది. దీని కిప్పుడు మరొక రు. 3 కోట్లు చేర్చబడుచున్నది. ఈ విషయమై వాటాదారుల, అనేక ప్రశ్నలు చేయవచ్చును. ఇందుకు ముఖ్య కారణము వాటాదారులను అధికవన్నుల భారము మండి తప్పించుటయే! 1966 నుండి డిప్రిసియేషన్ విలువలు తగ్గించి, వన్నుల భారమును ఇన్‌కంటాక్స్ శాఖవారు పెంచు చేయబోవుచున్నారు అందుచేత కంపెనీకి వన్నులు ఎక్కువ చెల్లించవసరము కలుగుతుంది. ఈ బెడద తట్టుకునేందుకే ముందుగానే మనము తగు జాగ్రత్త పడుచున్నాము. రాబోవు కొద్ది ఏండ్లలో మనము ఇప్పుడు చెల్లిస్తున్న వన్నులభంటే రు. 11 కోట్లు అధికంగా చెల్లించవలసిన స్థితి రావచ్చు. ఇంత భారీ మొత్తాలు, ఆయా సాలుసరి లాభాల మీద చెల్లించవలసినదే! చాలా కష్టపడుతుంది కాబట్టి ఆలా చెల్లించవలసివచ్చే రు. 11 కోట్లకు మనము ఇప్పుడే జాగ్రత్తపడి రు. 5.70 కోట్లు— ఈ సాలు రు. 3 కోట్లతో చేరి, సిద్ధంచేసి ఉంచుకున్నాము.

4. డైరెక్టర్ల రిపోర్టులో రు. 1.75 కోట్లు స్పెషల్ అడ్వాన్సుకు వడ్డీకిగాను చూపబడినది. కాని, అందులో రు. 49 లక్షలు 1964—65 వడ్డీ బాపతు చేరియున్నది. నిల్వ మొత్తము 1961—62 నుండి 63—64 వరకువెంది కాలవుడ్డీ. ఈ రిపోర్టు తయారు అయ్యేవాటికి స్పెషల్ అడ్వాన్సుమీద చెల్లించవలసిన వడ్డీ షరతుల విషయమై ప్రభుత్వముతో సంప్రదింపులు పూర్తికానందున, పై మొత్తము టేటాయింపుచేయబడినది. కానీ, యీవిషయమైన సంప్రదింపులు త్వరలోనే పూర్తి కాబోవుచున్నందున, 1961 ఏప్రిల్ 1వ తేదీనుండి అయినను కనీసము వడ్డీ చెల్లించవలసిరావచ్చునే భావముతో మా డైరెక్టర్లు 1965 మార్చి31వ తేదీతోఅంతమయే కాలమువరకు వడ్డీ చెల్లింపుకు తగు టేటాయింపులు చేయదలచినారు.

విస్తరణ

5. గత ఏడాది నేనుఇచ్చినస్టేటుమెంట్ నందు జెంషెడ్‌పూర్ ప్లాంటు విస్తరణపనులు వాలుగల పంచవర్ష ప్రణాళికకాలములో జరుగగలదని తెలిపియుంటిని. ప్రభుత్వమువారి ఆదేశముప్రకారము, పదిలక్షల టన్నుల చదును రేకుల తయారీకి, తాత్కాలిక అంచనాలు పంపుకొంటిమి. కాని,అటు తర్వాతి మనము అభివృద్ధిచేయదలచిన స్ట్రిప్ మిల్లునందు ఉత్పత్తిఅయిన టన్ను వరకు ధర చాలా పెరిగిపోతుందని భావించి, ఈ అభివృద్ధిపనులు ప్రస్తుతానికి వాయిదావేస్తూ ఈ లోగా ఉత్పత్తి ఇరువది లక్షల టన్నులకు పెంచగలిగేట్లు అంచనాలు సిద్ధపరచుకొంటూనే యున్నారు. ఇట్టి పరిస్థితులలో జంషెడ్‌పూర్ వందలి అభివృద్ధి పనులన్నీ ఆలుదవ పంచవర్ష ప్రణాళిక కాలమువరకు వాయిదా వేసికొనవలసిందని తోస్తుంది.

6. అయినా ఇటీవల, వాలుగల పంచవర్ష ప్రణాళిక తాలూకు ఉక్కు ఉత్పత్తి లక్ష్యాలు పరిపూర్ణ దశకువచ్చే స్థితిలో, ప్రణాళిక రచన కమీషన్‌వారు, ఉక్కుశాఖ మంత్రి ఇర్వురు కూడా వాలుగల ప్రణాళికలోనే ప్రభుత్వ రంగంలోని మూడు ఉక్కు ప్లాంటుల అభివృద్ధి పనులన్నీ, రెండు ప్రైవేట్ సెక్టార్ పనులున్నూ, పూర్తిచేయవలసినదని తోస్తుంది.

7. ఈ విధంగా మరల జెంషెడ్‌పూర్ ఉక్కు ప్లాంటును రెండింతలు కపాసిటీగాగలది తయారుచేయాలంటే, ఎంతో సాంకేతిక, ఆర్థిక చిక్కులు భారీయెత్తున ఇమిడి ఉన్నాయి. వీనినంతా పరిష్కరించడం అయినా మరియ స్థితిలో ఉంటుంది.

8. ఇంత భారీయెత్తు కార్యక్రమంలో ఎదుర్కొనుచున్న సమస్యలు నిన్నటివారే, కంపెనీ ఆర్థిక స్థితికి ఏమాత్రం దెబ్బ తగులకుండా, కంపెనీ ఆర్థిక స్థితి సాధ్యంగా ఉంటూ, ప్రస్తుతపు కేపిటల్‌మీద డివిడెండ్లు తగ్గకుండా, వాటాదార్లకు తగిన ప్రతిఫలం ముట్టేట్లుగాను, కంపెనీకి కావలసిన ముడి సరుకు, రైలు రవాణా సదుపాయములు, విద్యుచ్ఛక్తి వన్నులకు పోలీ ఉంటే, అటువైన ఎత కష్టమైనా మా డైరెక్టర్లు దేశాభివృద్ధి దృష్ట్యాతమ ప్లాంటును గరిష్ట పరిమాణమునకు, సమర్థతకు అయత్నపర్చ సంసిద్ధులై యున్నారు.

9. ఇదిగాకుండా సాలుకు 3.8 మిలియనుల నుండి 4 మిలియనుల టన్నుల ఉక్కు కడ్డీల తయారీకి, కొత్త ప్లాంటు అను నెంకొల్పి,పాతవైన పనికిమాలిన ప్లాంటులను తొలగించిన ఎడల అత్యంత ఆధునికమైన కొత్త ప్లాంటులద్వారా ఉత్పత్తి పెంచి, ఎక్కువ లాభాలు, వాటాదార్లకు అనుకూలముగా ఆర్జించేందుకు దీర్ఘకాలిక ప్రణాళిక వేయవలసి ఉంది.

10. అందుచేత కొత్త స్కీము ఆర్థికముగా, సాంకేతికముగా లాభసాటిగా సాధ్యమైనదయితేనే, ఈ కొత్త స్కీమునకు కావలసిన భారీ పెట్టుబడులు చట్టప్రకారము మా వాటాదారుల సహకారము లేనిదే విజయవంతంగాదు. గావున వారి సంపూర్ణ అంగీకారము లభించినయెడల, మేము ఈ విస్తరణ కార్యక్రమము ఆలోచించుటకు తయారుగా గలమని ప్రభుత్వమువారికి, వారితో మా ఇటీవల సంప్రదింపుల సమయములో తెలియపర్చియున్నాము.

11. ఇప్పటివరకు ప్రభుత్వముతో మేము జరిపిన సంప్రదింపులన్నియు, అందాజా సంప్రదింపులేగాని ఎట్టి నిక్కచ్చియైన తీర్మానములకు ఎవరుకూడా కట్టుబడి కాలేదు. ప్రభుత్వమువారితో జరిపిన సంప్రతింపుల ఫలితముగా, భారతప్రభుత్వ ఆమోదముతో తీసుకున్న చర్య ఏమనగా కొత్త ప్రాజక్టు యొక్క ప్రాథమిక పరిశోధనలు లేక దానికి సాధ్యాసాధ్యముల విషయమై ఒక స్వతంత్ర ఇంజనీరింగ్ ఫర్మ్‌తో అలోచించబడినది. ఇది భవిష్యత్తులో ప్రాజక్టు విషయమై పునరాలోచించునట్లు సహకారి కాగలదు. ఈ పూర్తి ప్రాజక్టు ఫలింపు ప్రపంచ బ్యాంకుయొక్క ఆమోదము, ఆర్థిక సహకారములపైనకూడా ఆధారపడియుండును. వారుకూడా ఈ ప్రాజక్టుయొక్క సాధ్యాసాధ్యములు ఆర్థిక స్థితులు, మార్కెట్ పరిస్థితులు ఇంకను అనేక ముఖ్య విషయములను పరిశీలించి సంతృప్తిచెందవలసియున్నారు. అందుచేత ప్రస్తుతము ఈ వ్యవహారమంతయు అస్పష్టమైన దశలోనే ఉంటున్నదనియు స్థిరమైన చర్యలు తీసుకొనుటకు ఇంకను అనేక చెలలు పట్టగలదనియు, ఏదీ ఎట్టున్నప్పటికిన్ని మరియొక పంచవర్ష కాలములోగా ఈ విషయమై ఇదమిద్ధమైన తీర్మానములు వాటాదారులకు తెలపనేని స్థితిలో ఉన్నామనియు, ప్రస్తుతము వాటాదారులందరు తెలుకొనవలసి ఉన్నది.

12. ప్రస్తుతము ఆలోచనలోనున్న వాల్గవ ప్రణాళికయందలి ఉక్కు ఉత్పత్తి విషయమై, ఇందులో మన యంత్ర పరికరముల అభివృద్ధి విషయము చేరినా, చేరకపోయినా, నా మాటలు కొంతమందికి ఎంత కటువుగా ఉన్నప్పటికిన్ని మేము ప్రభుత్వమును కొంత పెచ్చరిక చేయవలసియున్నది. 1959లో మూడవ ప్రణాళిక లక్ష్యముల విషయములలో ప్లానింగ్ కమీషన్‌వారు ఉక్కు పరిశ్రమదారులను సంప్రదించినప్పుడు మన కున్నటువంటి అనేక బాధ్యతలలో ఉక్కు పరిశ్రమకై భారీ మొత్తములను ఖర్చుపెట్టి అభివృద్ధిచేయ నవసరము లేదనియు అట్టు చేయుటలోగల ఉద్దేశమేనియు ప్రశ్నించియున్నాము. ఇతర దేశములలో మొత్తముపై తయారగు వస్తువుల ఖర్చునకున్నఉక్కు ఖర్చునకును ఎంతో తక్కువ దామాషా ఉంటున్నదనియు అట్టి స్థితిలో మనము మాత్రము అధికముగా ఉత్పత్తి చేయవలసిన అవసరమేమనియు అడిగియున్నాము. నిర్వాహక వస్తువులను తయారుచేయు పరిశ్రమలకు కావలసిన ఉక్కును మనము ఉత్పత్తి చేసుకోవలసిందే. అందులో ముఖ్యముగా విలువైన ప్రత్యేక ఉక్కు వస్తువులు మనకు అవసరమే. అయినా మనకుగల స్వల్ప ఆర్థిక స్థోమతలోను, విదేశీమారకపు ద్రవ్య చిక్కులోను పనికిమాలిన పెట్టుబడులు పెట్టి ఉక్కు ఉత్పత్తి అధికంచేయడం సమంజసమైన పనికాదు. తగిన ముడి సరుకులు, రవాణా వసతులు, విద్యుచ్ఛక్తి, సాంకేతిక సిబ్బంది, నిర్వహణ సామర్థ్యము గమనించుకొకుండా ఉక్కు పరిశ్రమపై భారీ మొత్తముల పెట్టుబడి వ్యర్థముకాగలదు. పెట్టుబడికి తగిన ఫలితములు చాలా కాలమునకుగాని అందవు.అందుచేత ఉక్కుపరిశ్రమ లక్ష్యములను కొంత తగ్గించుకొనవలసిందిగా మేము నొక్కివక్కాణించాము. కాని ఆ విషయము ఎవ్వరూ అంగీకరించలేదు.

13. అనుసరిస్తున్న విధానమే మూడవ ప్రణాళిక కాలములో ఉక్కు ఉత్పత్తి అభివృద్ధి బాగా దెబ్బతినింది. ముడి సరుకులోని లోపాలవలన, రవాణాలోని ఆటంకాలవలన ఉక్కు తయారు చేయు కంపెనీలు భారీనష్టాన ప్రత్యేక ఉక్కు గట్టలు కానందున ఎక్కడి పనులక్కడ నిలిచిపోయింది. చివరికి విదేశాలనుండి కొంత దిగుమతి చేసుకోవలసి వచ్చింది. ఇది సంవత్సరాలుగా వ్యాపారపు బండ్లను తయారుచేసే షెల్కో కంపెనీవారుకూడా నేటికిన్నీ తమకు కావలసిన స్పెషల్‌స్టీల్ చాలాభాగం దిగుమతి చేసుకుంటున్నారు. ఇప్పుడు విదేశీమారకపు ద్రవ్యలోటువలన మన ప్రభుత్వం దిగుమతులు తగ్గించింది. దీని ఫలితంగా షెల్కో మరియు ఇంకా అనేక పరిశ్రమలు విదేశపు ఉక్కు లభించనందున తమ ఉత్పత్తులు తగ్గించుకున్నారు. వాల్గవ ప్రణాళికలో స్పెషల్ స్టీల్ ఉత్పత్తి భారీయెత్తున చేయదలచియున్నను, మామూలు పైన ఉక్కు తయారు ఉక్కుపనులే చాలా సంవత్సరాలు ఉంటుంది. అందుచేత పరిశ్రమలు దెబ్బతినుండుటకు ఒకవైపు విదేశీ మారకపు ద్రవ్యము ఖర్చుపెట్టాలి లేద ఉత్పత్తులైనా తగ్గించుకోవాలి.

14. సాధారణమైన కార్బన్ ఉక్కు విషయములోకూడా ఇదే స్థితి ఏర్పడినది. కాబట్టి సంతా సాధారణ ఉక్కు నన్నలుకాకపోతే పరిశ్రమలు దెబ్బతినగలవని అందరూ భయపడుచున్నారు. అందుచేత ఈ ఉక్కు ఉత్పత్తిని అధికం చేసేందుకు ఏన్నో ప్రణాళికలో ప్రభుత్వమువారు రు. 1,000 కోట్లు ఖర్చుపెట్టి 10½ మిలియన్ టన్నులు ఉత్పత్తికి ఆయత్తపడుచున్నారు. దేశావసరాల కంటే ఎక్కువగా ఉత్పత్తిచేస్తానని, మిగిలితే విదేశాలకు ఎగుమతిచేస్తాం అనే దీనూ కూడా అంత మంచిదికాదని నా ఉద్దేశం.

15. ఉక్కు పరిశ్రమకు ఎక్కువ పెట్టుబడి కావాలి. ఇంజనీరింగు సేర్పు అవసరం. ఉద్యోగావకాశాలు తక్కువ. అధికముగా ఉక్కు ఉత్పత్తిచేసేందుకై మనము వెచ్చించే ప్రతి రూపాయిలుండి సాలుకు అర్థరూపాయి విలువ గలవస్తువులనేతయారుచేయగలము.ఉక్కుద్వారాముతో వస్తువులు తయారుచేయు పరిశ్రమల పెట్టుబడి, ఆదాయము 1:1 దామాషాలోనైనా ఉంటుంది. ఈ పరిశ్రమలలో ఎక్కువ ఉద్యోగావకాశాలుకూడా ఉంటాయి. ఇదివరకే ఉక్కు తయారుచేసే దేశాలలో ఎగుమతులకు ఉక్కు సిద్ధంగా ఉంది.కొత్తగా తయారుచేసే ఇండియా ఉక్కు మన్నుంలో విదేశాలలో అమ్ముకోవలసినదే.

16. మనదేశపు ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామికాభివృద్ధికి నిజంగా ఎక్కువ ఉక్కు ఉత్పత్తులు అవసరమై ఉంటే మనముఎంత త్యాగమైనాసేసి ప్రణాళిక లక్ష్యాలను సాధించుకోవలసినదే. కాని, మనదేశములో ఉక్కు అన్ని పనులకు వాడటంలేదు. ఇప్పుడిప్పుడే అభివృద్ధిచెందుతున్న మనలాంటి దేశములో మన ఆర్థిక విధానములో ఒడుదుడుకులు చాలా ఏండ్లవరకు ఉండగలవు. అందుచేత ముఖ్యమైన ఎరువులు, రోడ్డు రవాణా, ఎలక్ట్రిక్ పవరు, విద్య, వైద్య సౌకర్యములు ఇంకా ముఖ్య అవసరములకు కావలసిన ఉక్కును తయారుచేసుకోకుండా వాల్గవ ప్రణాళిక కూడా ఎదురుచూడటంసమంజసమైనదా? కాబట్టి మనమున్న పరిమితమైన ధనముతో మన ప్రయత్నంఅంతా ముఖ్య అవసరములకు తీర్చుటకు వెచ్చించవలసినదే. కాని అనవసరంగా భారీ ఎత్తు ప్రాజక్టులకు డబ్బు వెచ్చించి దేశంలో ఆర్థిక అసమతుల్యత కల్గించడం న్యాయంకాదు.

17. ఇంకా కొంత వ్యవధి ఉన్నప్పుడే నేను ఉక్కు ఉత్పత్తి అభివృద్ధి విషయమై మరలా ఆలోచించవలసినదనియు వాల్గవ ప్రణాళిక అభివృద్ధి పనులన్నియు అచ్చితముగా దేశావసరములను గమనిస్తూ, తక్కువగా పన్నులు లగు ఇతర వస్తువుల ఉత్పత్తి వృద్ధి చేస్తూ వీనికి అనుగుణంగా ఉక్కు ఉత్పత్తి చేయవలసినదిగా కోరుచున్నాను. వాల్గవ ప్రణాళికలో తలపెట్టిన ఉక్కు విస్తరణ కార్యక్రమములన్నియు మరుసటి ప్రణాళికను వాయిదావేస్తే సుమారు రు. 200 కోట్లు డబ్బు అందులో కనీసం సగభాగం విదేశీమారకపు ద్రవ్యము మిగిలి మనదేశ ఆర్థికాభివృద్ధికి సహాయపడగలదు. ఇలాంటి పునరాలోచనలు కేవలము ఒక ఉక్కు విషయములోనేకాక, ఇతర ప్రాజెక్టుల విషయములోకూడా అవసరమై ఉన్నది. ఈ విధముగా చేయుటకై వాల్గవ ప్రణాళిక కాలము ఐదుఏండ్లనుండి ఏడు ఏండ్ల కు పొడిగించి మొదటి రెండు ఏండ్లలో మిక్కిలి తక్కువ మొత్తములను ఖర్చు పెట్టవలెను. ఈ విధంగాచేస్తే మన డబ్బు చిక్కులు కొంత వరకుతగ్గి యిదివరకు ప్రాజెక్టులపై వెచ్చించిన డబ్బుకు ప్రతిఫలం ఎదురుచూడవచ్చు.

18. నా స్టేట్‌మెంట్‌మెంటును ముగిస్తూ బొర్డు తరపునను, వాటాదార్ల తరపునను, నేను జెంషెడ్‌పూరువందుచు, ఇతర ప్రదేశములందునుగల మా ఉద్యోగులను, కార్మికులకు ఈ సంవత్సరమందు అభివృద్ధికరముగాకంపెనీకి సేవ చేసినందుంకై నా అభినందనలు తెలియజేయుచున్నాను.

జె ఆర్. డి. తాతా

బొంబాయి చేర్మెన్.

23 జులై 1965

On Hire purchase or cash: we supply anywhere: Radio, Transistor, Fan, Musicals, Cycle, Watch, Printings, Machinery, Frigidaire, Typewriter, Sewings, Camera, anything. Write requirement in English. GIFT & CO., 56/2 Hazra Rd Calcutta-19

ఇవి చదివేరా?

విద్యాదర్శిని:-మీపిల్లల బాగుకై పనికొచ్చే కొన్ని వందల ఉపయోగవిద్యా వివరాలు రూ.5-00
చేతిపనులు:- ధనసంపాదనకు పనికొచ్చే అనేక వందలమంచిసరుకులు చేసే సులభ మార్గాలు రూ.3-50
మంత్రశక్తి:-మీకోర్కెలు సిద్ధింపజేసే అనేక మంత్రాలు వాటి గొప్ప రహస్యాలు,సాధన మార్గాలు. రూ.3-50
జీవితరహస్యాలు: మీదాంపత్య సుఖానికి వెంటనే తెలుసుకోదగ్గ అనేక కామసూత్రాలు రూ.3-50
యువతి:-స్త్రీలను గురించి తెలుసుకోదగ్గ అనేక మంచి కుతూహల విషయాలు. రూ. 3-50.
సంతానము.-అవసరం లేనపుడు గర్భం రాకుండా 60 నమీన సులభ మార్గాలు.రూ.3-50
పోస్టుఖర్చులుసహితం,దేశసేవ ప్రచురణలు,ఎబారు. ఆంధ్రకు వ్రాస్తే వి.పి.పోస్టుద్వారా పంపబడును.

నేషనల్ ట్రాన్సిస్టర్

జపాన్‌చే కనుగొనబడిన బేబు రేడియో. పెద్ద రేడియోలాగనులుకుతుంది. అచ్చిభాగములు గ్యారంటీ. జపాను తయారీ. మీ ఇష్టప్రకారం ఎక్కడనైనా సంగీతం. వార్తలు వగైరా వినండి. ప్రపంచ మందలి ప్రతి స్టేషను స్థానికంగా వినబడునట్లు గ్యారంటీ. ఏనాటానికి సిద్ధంగా పంపబడును. అనువైనది, అందమైనది, తేలికైనది. గార్జిస్పెల్లుతో పనిచేయును. 3వం. గ్యారంటీ.టీలక్స్‌నెం.TR 45నెం: రు 68/ వి.పి.పి. చార్జీలు రు. 6 లెదర్‌కేసు రు. 7.
INDOJAP ARTS (A M 68)
Beat No: 13, Aligarh.

సి పి డబ్ల్యు డి. మద్రాసు

సివిల్ ఏరోడ్రోమ్, బీగంపేటపద్దనున్న టాకోట్టా గ్రామము, సర్వే నెం. 213 లోని మెయిన్ బిల్డింగ్ పనులగొట్టి, సామానులు తీసుకొనుపోవుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు ఏవియేషన్ డివిజను, సి.పి.డబ్ల్యు.డి. నెం. 12, పోడోస్ రోడ్డు, సంగంబాకం, మద్రాసు—6 వారిచే 12-8-65 తేదివరకు టెండరులు కోరబడుచున్నవి. ఎస్టిమేటు సొమ్ము రు. 20,000 టెండరు ఫారముఖరీదు రు. 5/—ఇతర వివరములకు 31.7.65 మరియు 7.8.65 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగోరడమైనది. DA-11 (502)/65

ఆదోని మునిసిపాలిటీ

కావలెను

ఈ క్రింది ఉద్యోగములకు 10—8—65 తేదీవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. కమర్షియల్ ఇన్‌స్పక్టర్, అర్హతలు: ఎస్.ఎస్.ఎల్.సి. చదివినవార్తా, టి.టి.సి.తో పాటు టైప్‌రైటింగ్ మరియు షార్ట్‌హాండ్ హైయ్యర్ గ్రేడ్ పాసైయుండవలెను.
2. గ్రేడ్ II తెలుగు పండితులు. అర్హతలు : పండిట్స్ ట్రెయినింగ్‌తోపాటు ఓరియంటల్ టైటిల్ పొందియుండవలెను.
3. డ్రాయింగ్ మాస్టర్. అర్హతలు : టి.టి.సి.తోపాటు డ్రాయింగులో హైయ్యర్ గ్రేడ్ పాసైయుండవలెను.

గవర్నమెంటు స్కేలు ప్రకారము జీతము లివ్వబడును.

(సం) ఎస్ పి రంగనాయకులు,
సెక్రెటరీ.
మునిసిపల్‌ఆఫీసు, ఆదోని, 27.7.65.

దక్షిణరైల్వే, విజయవాడడివిజన్

టెండరు నోటీసు నెం 99 కి రెండవ

సవరణ నోటీసు

తే.18-7-65 తేదీ ఈ పత్రికలో ప్రచురించబడిన టెండరు నోటీసు నెం .99 లోని 9, 10 పనులకు టెండర్లు తీసుకొనుఆఖరు తేదీలు క్రింది విధముగా మరల పొడిగింపబడినవి : దొనకొండ-తాడేపల్లి సెక్షన్ రైల్‌కపాసిటీ పనులు దొనకొండ-మరియుమరు చేడు స్టేషన్లమధ్య క్రాసింగ్ స్టేషన్-సిబ్బంది నివాసగృహములు 1వ టైపు- 3 యూనిట్లు 2వ టైపు—3 యూనిట్లు నిర్మించుట.

మరియు

దొనకొండ—తాడేపల్లి సెక్షన్—రైల్ కపాసిటీ పనులు గుండ్లపమ్మ మరియు విసుకొండ స్టేషన్ల మధ్య క్రాసింగ్ స్టేషన్‌సిబ్బంది నివాసగృహములు 1వ టైపు 5 యూనిట్లు 2వ టైపు—3 యూనిట్లు నిర్మించుట.

1. టెండరుఫారములు జారీ చేయుటకు ఆఖరు తేది : 16.8.65 సా. 3 గం.
2. డివిజనల్ పే మాస్టరు దక్షిణరైల్వేవిజయవాడ, చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు వారికి ధరావత్తుసొమ్ము చెల్లించుటకు ఆఖరుతేది : 17-8-65 మ. 12 గం.
3. టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది : 18-8-65 మ. 3. గం.
4. టెండర్లు తెరువబడు తేదీ మరియు సమయము : 18-8-65 మ. 3.30గం.

(సం) జె. కృష్ణమూర్తి,
DEN (II) BZA.

ఏజంట్లు కావలెను

నూతన డిజైనులలో 1966 వ సంవత్సరము అందమైన క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజెంట్లు కావలెను. మంచి కమీషను. మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో తయారు చేయబడుచున్నవి.

వివరములకు : శ్రీ వెంకటేశ్వర ఆర్టు క్యాలెండర్సు, మెయిన్‌రోడ్డు, చీరాల.

ప్రకటన

ఈ క్రింద సుదూరంనివసించువారిని ఆయా స్థలములలో ఆంధ్రపత్రిక దినపత్రిక, ఆంధ్ర సచిత్రవారపత్రిక, మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు 1—8—65 తేదీ నుండి మా స్కూప్ నెండర్లుగా నియమింపబడిరి.

1. తోట వెంకట్రాయుడు జగ్గన్నపేట, తూర్పుగోదావరిజిల్లా.
2. యస్. వీరభద్రరావు చిక్కవోలు, తూర్పుగోదావరిజిల్లా.
3. బానకి అప్పారావు కోటపూరట్ల, విశాఖపట్నంజిల్లా.

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు స్కూప్ నెండర్లు కావలెను

ఊరు:	జిల్లా :
తాడేపల్లి —	పశ్చిమగోదావరి
యిరుపాలెం —	ఖమ్మం

చేసేజరు ఆంధ్రపత్రిక

క్రీడారంగం

డేవిస్‌కప్ టెన్నిస్ :

దక్షిణాఫ్రికాపై స్పెయిన్ విజయం

బార్సిలోనా, ఆగస్టు 2 : బరోపా మండలం డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలో స్పెయిన్ విజయాన్ని సాధించింది.

దక్షిణాఫ్రికా జట్టును స్పానిష్ జట్టు మూడు మ్యాచ్‌లలోను వోడించింది.

మొన్న జరిగిన డబుల్స్ పోటీలో స్పెయిన్‌కు చెందిన మాన్యుయల్ సంతానా, జస్ అరిల్లాలు కలిసి, దక్షిణాఫ్రికాకు చెందిన కెయిత్‌డ్రిప్పస్, ఫ్రూ మాక్మిలన్‌లను 9—7, 4—6, 6—4, 6—3 గేములలో వోడించారు.

డేవిస్‌కప్ అంతర్ మండలం పోటీలో, అమెరికా మండలంలో విజేతలుగా వచ్చిన జట్టుకు స్పానిష్ జట్టుకు పోటీ ఉంది.

మెక్సికోపై అమెరికా ఆధిక్యత

డల్లాస్, ఆగస్టు 2 : అమెరికా మండలం డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలో అమెరికా, మెక్సికోపై 2—0 మ్యాచ్‌లతో ఆధిక్యతను సంపాదించుకొన్నది.

పురుషుల సింగిల్స్ పోటీలో అమెరికన్ ఆటగాడు ఆర్థర్, మెక్సికో ఆటగాడు రాఫెల్ బరూనాను 6—2, 6—3, 9—7 గేములలోను, అగ్రశ్రేణి అమెరికన్ ఆటగాడు జెనిన్‌రాల్‌స్టన్, మెక్సికన్ ఆటగాడు ఆంటోనియో పాల్మాప్రాక్సను 6—2, 6—3, 6—2 గేములలోను మొన్న వోడించారు.

కీన్యా టెన్నిస్ ఫైనల్స్‌కు మినోత్రా చేరిక

నైరోబీ, ఆగస్టు 2 : కీన్యా లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలో భారతీయ ఆటగాడు ఎస్. మినోత్రా విన్న సెమీ ఫైనల్స్‌లో కీన్యా ఆటగాడు లజీజ్ మెష్జీని 6—0, 6—2 గేములతో వోడించి ఫైనల్స్‌కు చేరుకున్నాడు.

మరొక సెమీ ఫైనల్స్ పోటీలో కీన్యా ఆటగాడు వై. ప్రేమ్ ప్రై, భారతీయ ఆటగాడు వి. ధవాన్‌ను 6—4, 6—4 గేములతో వోడించారు.

నేడు ఫైనల్స్ పోటీ జరుగుతుంది.

మహత్‌లాల్, ఐ. సి. ఎఫ్. జట్ల మధ్య డ్రా

మద్రాసు, ఆగస్టు 2 : మద్రాసు ఫుట్‌బాల్ సంఘం షీల్డు కోసం ఇక్కడ జరుగుతున్న ఫుట్‌బాల్ పోటీల క్వార్టర్ ఫైనల్స్‌లో విన్న మహత్‌లాల్ (బొంబాయి) జట్టుకు, మద్రాసు ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ జట్టుకు మధ్య ఆట డ్రా అయింది.

ఏ జట్టూ ఒక్క గోలును కూడా సాధించలేక పోయాయి.

—:o:—

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఆగస్టు 2 : కె. ఇయు ఎకాశ్‌రాం అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	75—85
2. చక్కి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	66—69
4. సమలు	120—130
5. కందులు	84—94
6. ఎర్రకందులు (చిన్నవి)	76—80
7. పెసలు	85—96
8. మినుములు	68—76
9. లంకలు	
10. శనగలు	128—134
11. ఉలవలు	63—65
12. బెల్లము	33—45
13. మిర్చి	160—220
14. చింతపండు	150 225
15. ఉల్లిగడ్డ	15—21
16. గోధుమలు	118—125
17. ఎర్ర గోధుమలు	90—95
18. మక్క గోధుమలు	110—114
19. కుసుమలు	85—88
20. నువ్వులు	140—185
21. ఇరాతి పలుకు చిన్నది.	117—123
22. ఇరాతిపలుకు పెద్దది	160—165
23. ఆముదాలు	94—96
24. వత్తి గింజలు	54—55
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	125—127
27. చిన్న కంది పప్పు	113—114
28. మినపప్పు	94—97
29. పెసరపప్పు	125—127
30. శనగపప్పు	
31. పిరిశనగపప్పు	124—125
32. లంకపప్పు	
33. ధనియాలు	200—205
34. ఇతాలికాయ	

వెండి మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 2 : సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, పరుకులు, పిడ్డియాంబర్ బజార్ హైదరాబాద్, ఫోన్ నెంబర్ 43080.

1. వెండి 1 కిలో గాము రు. 290—00
2. వెండి 10 గ్రాములు రు. 3.00

మద్రాసులో ఎగ్జిబిషన్ పోటీలుజరుపబడుతున్న స్ప్రింగ్ ఫీల్డ్ కాలేజి బాస్కెట్‌బాల్‌జట్టు

ఆరోగ్యాన్ని నష్టపరచే ఆహారం అమ్మకం

రైల్వేలు 'నేరం'చేస్తున్నట్లు పరిశీలకబృందం భావం

న్యూఢిల్లీ, జూలై 31 : రై

నాల్గవ ప్రణాళికలో

"విద్యార్థుల ఆరోగ్య పథకానికి ప్రాధాన్యం"

ప్రణాళికా సంఘానికి డాక్టర్ దేశ్‌ముఖ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 2 :

పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పథకానికి నాల్గవ ప్రణాళికలో హెచ్చు ప్రాధాన్యాన్ని యివ్వాలని, ఈ పథకాన్ని అమలు జరపడానికి తగిన వనరులను సమకూర్చాలని ఢిల్లీ విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ సి. డి. దేశ్‌ముఖ్ నేడు భారత ప్రణాళికా సంఘానికి విజ్ఞప్తి చేశారు.

పాఠశాలలకు సంబంధించిన జాతీయ ఆరోగ్యమండలి తృతీయ సమావేశానికి డాక్టర్ దేశ్‌ముఖ్ ప్రారంభోపన్యాసం చేస్తూ, పాఠశాలలోని, కళాశాలలోని విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధను తీసుకొనే విషయంలో ఇతర దేశాలతో పోల్చి చూసే నట్లయితే, మన దేశం చాలా వెనుక బడి వున్నదని అన్నారు. ఆర్థిక రంగంలో వున్నంత వ్యత్యాసం, ఆరోగ్య రంగంలో లేకపోయినప్పటికీ, బాలల ఆరోగ్య పరిరక్షణ అతి ముఖ్యమైన సమస్య అని, అందువల్ల దానికి అత్యంత ప్రాముఖ్యాన్ని యివ్వాలని ఆయన కోరారు.

ఆరోగ్య పథకం విజయవంతం కావడం ఒక మార్గం మీదే కాకుండా, వివిధ సంస్థలు యీ కార్యక్రమాన్ని అమలు జరిపే తీరుపై కూడా ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రిణి, మండలి అధ్యక్షురాలు డాక్టర్ మఠిలాదయ్యర్ మాట్లాడుతూ రాష్ట్రాల విద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖలు, విద్యా శాఖాధికారులు,విద్యార్థుల ఆరోగ్య పథకం విజయవంతమయ్యేట్లు తీవ్రంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

పట్టణ ప్రాంతాలలో లభించే సౌకర్యాలు లభ్యంకాని గ్రామీణ ప్రాంతాలలో ఈ పథకాన్ని ముఖ్యంగా అమలు జరపాలని, గ్రామ పంచాయితీ తదితర సాంఘిక సేవా సంస్థలు చురుకుగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలనీ ఆమె సూచించారు.

పథకాన్ని అమలు జరపడంలో ఇంచవరకు సాధించిన పురోగతి సంతృప్తి కరంగా లేదని, నిధుల కొరత, పలువో దారుల కొరత దీనికు కొంత కారణమైనప్పటికీ, రాష్ట్రాలు ఈ విషయమునకు తగినంత ప్రాముఖ్యాన్ని యివ్వని పుంటే పరింత పురోగతి జరిగి వుండేదని ఆమె అన్నారు.

కొన్ని ప్రణాళికల నిధులను కేటాయించడంలో కూడా ఈ పథకానికి తగినంత ప్రాముఖ్యాన్ని యివ్వడం జరుగ లేదని ఆమె పేర్కొన్నారు.

వార్షిక ప్రణాళికా కాలంలో పాఠశాలలు కార్యక్రమాలలో ఒక భాగంగా పిల్లలను వైద్య పరీక్ష చేసే పద్ధతిని ప్రవేశ పెట్టడం ఈ పథకం లక్ష్యమని ఆమె చెప్పారు.

మధ్యాహ్న భోజనం పథకాన్ని దేశంలోని ప్రాథమిక పాఠశాలలకు వర్తింప జేయవలసి వుందని ఆమె అన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ నిచ్చే సమయంలో విద్యార్థుల ఆరోగ్య పథకాన్ని గురించి కూడా నేర్పాలని ఆమె సూచించారు.

పటౌడీ సుల్తాన్ పొగాకు కంపెనీలో కొత్త ఒప్పందం

హైదరాబాద్, ఆగస్టు 2 : పటౌడీ సుల్తాన్ పొగాకు కంపెనీకి, పనివారల యూనియన్‌కు మధ్య ఆయిదు సంవత్సరాలపాటు అమలులో వుండే ఒప్పందంపై సంతకాలు జరగడం ఈ కంపెనీ చరిత్రలో మరొక మైలురాయి వంటిది.

ఈ కొత్త ఒప్పందంక్రింద వేతనాలు ఎక్కువవుతాయి. చాలాభాగం కరువుభత్యం మూలవేతనంలో కలిసిపోతుంది. ఇలా జరిగి నందువల్ల మూలవేతనం పెరుగుతుంది. బోనస్‌ను ఉత్పత్తితో కలపడం జరిగింది. జాతి అవసరాలదృష్ట్యా పండగ సెలవు రోజులు తగ్గించడం జరిగింది.

పనిలో నైపుణ్యాన్నిబట్టి ప్రమోషన్‌లను ఇవ్వడంవంటి అభివృద్ధికర పద్ధతులను యూజమాన్యం ప్రవేశపెట్టింది.

పనివార సంఘాలకు, సహకార గృహ నిర్మాణాల సంస్థలకు, సాంకేతిక పాఠశాలకు, దీర్ఘకాలిక అప్పులను, గ్రాంట్లను మంజూరుచేయడానికి ఆదాయాలను కల్పించడం జరిగింది. సంక్షేమ ఎడాపెంటు ట్రస్టుకు ఈ కంపెనీ రు. 1,50,000లను విరాళంగా ఇచ్చింది.

విజయవాడలో హిందుస్థానీ సంగీత సభ

విజయవాడ, ఆగస్టు 1 : హిందూస్థానీ సంగీత అభిమానులు కొందరు యీ ఉదయం యిక్కడ సమావేశమై, హిందూస్థానీ సంగీత సభను స్థాపించారు. ప్రతినెలా ఒక హిందూస్థానీ సంగీత కచ్చేరి ఏర్పాటు చేయాలని యీ సభ ఉద్దేశం. ఈ సంస్థానికి అధ్యక్షులు డా. పి. రామకృష్ణరావు. ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎం. సత్యనారాయణ, డా. టి. కాశీశ్వరరావు, షఫీక్ బి. హుస్సేన్ అహమ్మద్. కార్యదర్శులు శ్రీయుతులు టి. నారాయణమూర్తి, ఎస్. అహమ్మద్, కోశాధికారి శ్రీ చల్లపల్లి కృష్ణమూర్తి, శ్రీయుతులు డా. పి. వి. ఆచార్, సుంకర మోహనరావు, వి. రామబాబులయ్య, పి. ఎ. శర్మ, డా. షేక్ హుస్సేన్ కార్యవర్గ సభ్యులు.



భారతదేశంలో జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ సూచనా రాయబారి శ్రీ ఫ్రీహార్ఫ్ట్రిట్షీవాన్ మిర్‌బాష్ జులై 30 వ తేదీ ఢిల్లీలో రాష్ట్రపతి భవనంలో తన అధికార పత్రాలు సమర్పించారు.

విజయవాడలో నేరాలు-శిక్షలు

విజయవాడ, జులై 31 : పాడాబుద్ధు వసిరిన నేరానికి 10 మందికి 2 వారాల జైలుశిక్ష, 4 గురికి 20 రూపాయలమండి 25 రూపాయలవరకు జరిమానాను విజయవాడ ఫస్టుక్లాసు మెజిస్ట్రేటు శ్రీ గుడివాడ పేరాజు విధించారు. దివ్యజ్ఞాన్యాలుచేసిన 12 మందికి 5 రూపాయలమండి 20 రూపాయలవరకు 7 గురు రవుడీలకు 1 వారమునుండి 3 వారాలవరకు జైలుశిక్ష విధించారు.

తప్పుడు కొలతలు, తూకాలు కలిగియున్న ఇద్దరికి, లైసెన్సు లేకుండా మైకుపెట్టిన ఒకరికి రు. 30 లు రోడ్డుపై లారీలు నిలిపి పెట్టిన ముగ్గురికి రు. 25 లు చొప్పున కాటన్ మార్కెట్ బుక్కర్లకు 8 మందికి రు. 25 లు చొప్పున అండులో పాల్గొన్న 8 మందికి రు. 5 లు చొప్పున, అక్రమణలుచేసిన 89- మందికి, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన 51 మందికి రు. 2 లుండి రు. 15 ల వరకు సినిమాహాల్లులో పొగత్రాగిన 93 మందికి, అసభ్యత్వము చేసిన 43 మందికి జరిమానాలు విధించి మొత్తం రు. 1309 వసూలుచేశారు.

విజయవాడసెకెండుక్లాసుమెజిస్ట్రేటుకోర్టు ప్రిసైడింగుమేజిస్ట్రేటు శ్రీ మువ్వాన్నేని వెంకట్రామయ్య ముగ్గురు వ్యభిచారిణులను, యిద్దరు అందుకు సహాయపడేవారిని ఐ. పి. సి. 294 క్రింద 10 వారాల శిక్ష విధించారు.

ఎరువుల పంపిణీకి కొత్తపద్ధతి అమలు

(1 వ పేజీ తరువాయి)

కేటాయిస్తూ, ఎరువుల మిక్చర్లు తయారు చేసే కంపెనీల కోటాలు రద్దు చేసిన విషయం కూడా ఇప్పుడు తెలియ వచ్చింది.

జూలై 5వ బందరు రేవుకు అమెరికా నుండి వచ్చిన 4136 టన్నుల 'యూరియా' ను కేంద్ర ప్రభుత్వ గిడ్డంగులలో నిల్వ చేయటం జరిగింది. దీని విడుదలకు ఆహారశాఖ ప్రాంతీయ డైరెక్టరు (మద్రాసు) పంపిన ఉత్తర్వులో ఎరువులు మిక్చర్లు చేసే ప్యారీ కంపెనీకి 504షావర్లకు 480, రాలీనుకు 96 టన్నులు, గుంటూరు జిల్లా మార్కెటింగు సొసైటీకి 704, కృష్ణాజిల్లా మార్కెటింగు సొసైటీకి 1100, హైదరాబాద్ కెమికల్సు అండ్ ఫెర్టిలైజర్సుకు 500 టన్నులు కేటాయించి, మిగిలిన సరుకు విడుదలకు ఉత్తర్వులు తరువాత పంపబడతాయని పేర్కొన్నారట.

రాష్ట్ర ఆహార మంత్రి శోక్యంలో ఈ ఉత్తర్వును ప్రభుత్వం రద్దు చేసి కొత్తగా ఈ క్రింది పద్ధతిని కేటాయించి జిల్లావారి చేయటం జరుగుతున్నది. చల్లపల్లి సుగర్సు 408, ఉయ్యూరు కె. సి. పి. 408, హైదరాబాదు కెమికల్ అండ్ ఫెర్టిలైజర్సు 500, కృ. జి. మా. సొసైటీ 1100, గుం. జి. మా. సొసైటీ 704, టన్నులు.

మిగిలిన 1016 టన్నులు కూడా హైదరాబాదు కె. ఫి. 300, కృష్ణా జిల్లా మార్కెటింగ్ సొసైటీకి 716 టన్నులుగా కేటాయించటం జరిగినా, ప్రాంతీయ డైరెక్టరు (మద్రాసు) ఆమోదం ఇంకా రానందున సరుకు డెలివరి చెయలేదు.

ఈ యూరియాను ఎరువుల మిక్చర్లు తయారు చేసే సంస్థలకే ఇచ్చినట్లయితే రెట్టింపు సరుకు తయారై రైతులకు ఎప్పుడు సరఫరా చేసే వీలుకలుగుతుందని, హైదరాబాద్ కెమికల్స్ ఫెర్టిలైజర్సు వారి సూచనకు, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి విలువ ఇవ్వలేదని తెలుస్తున్నది.

ప్రథమంలో ఆహారశాఖ ప్రాంతీయ డైరెక్టరు ఉత్తర్వు ప్రకారం 'యూరియా' పస్తుందని భావించి ఎరువుల మిక్చర్లు తయారు చేసేందుకు ప్యారీ కంపెనీ, (తాడేపల్లిలో) మచిలీపట్నం రెండువేల టన్నుల లారీ ఫాస్ఫేటు (నుడి పరుకులు) నిలవ చేయటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ కోటా రద్దు చేయటం వలన ఈ సరుకంతా ఈ ఏడాదికి ఉపయోగ పడదని తెలుస్తున్నది.

ఇలా రాష్ట్ర ప్రభుత్వం కోటాలు రద్దు చేయటంతో ఎరువుల మిక్చర్లు ఉత్పత్తి కాలేదని, మార్కెటులో ఇవుడు మిక్చర్లు అనేవి మచ్చుకు కూడా లేవని అంటున్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మిగిలి ఉన్న 1016 టన్నులను ఎరువుల మిక్చర్లు చేసే సంస్థలకు కేటాయిస్తూ పత్తర్వులు వెంటనే పంపితే రాష్ట్రంలో రైతులు పంటలకు మిక్చర్లు ఉపయోగించే వీలు కలుగుతుందని చెపుతున్నారు.

అసమగ్రమైన కొత్త రైల్వే మండలం

శాసనసభలో విమర్శలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 2 :

కొత్త రైల్వే మండలములో గుంతకల్లు, వాల్తేరు చేర్చాలని, ప్రభుత్వము ఆహార విధానంలో ప్రజలకు ఆహార పదార్థాలను నిత్య జీవిత అవసర వస్తువులను అందచేయలేక పోయిందని పలువురు సభ్యులు శాసన సభలో యివ్వాళ గట్టిగా విమర్శించారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

శ్రీ జి. సి. కొండయ్య మాట్లాడుతూ విశాఖపట్టణం కర్మాగారం విషయంలో కేవలం ఆంగ్లో— అమెరికన్ నిపుణుల బృందం చేసిన సిఫార్సులకే ప్రభుత్వం తృప్తి పడరాదని, కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాన్ని కూడ గమనించి ఈ కర్మాగారాన్ని రాబట్టుకొనే గట్టి ప్రయత్నాలు చేయాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలంటూ ఖర్చు పెట్టడంతోటే అభివృద్ధిని పొందటం అసాధ్యమని, వాటి ఫలితాలు సామాన్య ప్రజానీకానికి అందుతున్నాయా లేదా అన్న విషయం గుర్తించాలని అన్నారు. అప్పులు మంజూరు చేసే విషయం ప్రస్తావించి గ్రామాలలో పలుకుబడి ఉన్న పెద్దలకే అందుతున్నాయని ఆయన చెప్పారు. విద్యుచ్ఛక్తి వ్యవసాయం, పరిశ్రమలకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని కూడ శ్రీ కొండయ్య కోరారు. ఉత్పత్తి పెరిగినప్పుడు ఆహార సమస్య తొలుగుతుందని కేవలం ధరలను అరికట్టడమే కాదని ఆయన చెప్పారు. ప్రణాళికల అమలు జరిపినంత వరకు ధర హెచ్చు ఉండక తప్పదని, ఎన్. జి. ఓల సమస్యను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించాలని రు.600 లు తెచ్చుకొనే వారికి రు. 25 లు 80 లోపు ఉన్నవారికి రు. 8 —లు కరువుభత్యం ఇవ్వడం సబబు కాదని శ్రీ కొండయ్య అన్నారు. అందువలన ఎన్. జి. ఓల జీత భత్యాలను పెంచ వలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

శ్రీ లుకలాపు లక్ష్మణదాసు (కాంగ్రెసు) ముఖ్య మంత్రి చేసిన ఘనకార్యాలకు గవర్నరు ప్రసంగం అభినందన పత్రం అనుకున్నా ఫరవాలేదని, పదేళ్లుగా లోపభూయిష్టముగ ఉన్న పరిపాలనను సంస్కరించడానికే ముఖ్యమంత్రి పరిపాలనను సంస్కరణల సంఘాన్ని వేశారని చెప్పారు. గుంతకల్లు—వాల్తేరు శాఖలను కొత్త రైల్వే మండలంలో చేర్చకపోవడంలో అర్థం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వానికి భార్య భర్తల మధ్య సంబంధం వంటిదని, ఇందులో మరొకరి జోక్యం కూడదని, కేంద్రానికి రాష్ట్రానికి మధ్య గూడా ఉద్యోగుల బేతాలలో వ్యత్యాసాలు తొలగించాలని, శ్రీకాకుళం, విశాఖజిల్లాలకు ఒక అభివృద్ధి సంఘాన్ని ఏర్పరచాలని కోరారు.

శ్రీ తంబూర బాలకృష్ణయ్య (కాంగ్రెసు) చిత్తూరు జిల్లాలో వర్షాలు పడలేదని, రైతులకు సహాయం చేసి నీటి వసరులు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు చేయాలని, రేణిగుంట—తిరుపతి రైలు మార్గాన్ని పెద్దదిగా చేయాలని చెప్పారు.

శ్రీ పడాల శ్యామసుందరరావు (కమ్యూనిస్టు) సమాజంలోని వ్యత్యాసాలను తొలగించడానికి ప్రణాళికలు ఉద్దేశించ బడినవని, ఆ పని జరగలేదని, గవర్నరు ప్రసంగం ముఖ్యమంత్రికి ప్రశంసాపత్రముగా ఉన్నదని ఆరోపించారు.

శ్రీ సుమ్మాద్ ఇస్మాయిల్ (కాం) రాజమండ్రి వద్ద గోదావరి నదిపై కట్టే రైలు రోడ్డు వంతెన వెడల్పు 24 అడుగుల నుంచి 30 అడుగులకు పెంచాలని సూచించారు. కొత్త రైల్వే మండలంలో వాల్తేరు, గుంతకల్లు శాఖలను చేర్చాలన్నారు. కోటిపల్లి కాకినాడ రైలు మార్గాన్ని పునరుద్ధరించాలని, మధ్యం మంచి మద్యం సంపదను తేవడానికి రైలు మార్గాన్ని నిపదనని, రాష్ట్రంలో పరిశ్రమలకు ప్రభుత్వము ఎన్ని సంస్థలు పెట్టినా సరిలేదని సహాయము అందడం లేదని, చెప్పారు. కేంద్రంలో ఆంధ్రుడు మంత్రిగా ఉన్నందున స్థానికులకు మనకు రాదనే భయం అనవసరమన్నారు.

శ్రీ పి. సుబ్బయ్య (కమ్యూ) గవర్నర్ ప్రసంగము ప్రభుత్వం 1967 ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధము అవుతున్నట్లు ఉన్నదని, ధరలను అదుపులో ఉంచి ప్రజలకు సకాలంలో అవసర పదార్థాలు అందించాలని, నిత్య క్షామ పీడిత ప్రాంతాలకు ఒక అభివృద్ధి మండలిని వేయాలని సూచించారు.

శ్రీ జి. సూర్యనారాయణ (కాం) విజయనగరము కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పరచాలని, ప్రభుత్వం ప్రకటించే స్కూల్ పుస్తకాలు సకాలంలో అందేట్లు చూడాలని కోరారు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో రైతులు వర్షాలు లేక అల్లాడుతున్నారని, అధిక ధరలను అదుపులోకి తేవాలని సూచించారు.

శ్రీ పల్లా వెంకట్రావు (కాం) పాత బడిపోయిన గోదావరి అనకట్టను ధవళేశ్వరం వద్ద కొత్తగా కట్టాలని, ఈ పని త్వరగా జరగాలని, లంక భూములలో విద్యుచ్ఛక్తితో బావుల క్రింద సాగుకు దోహదము చేయాలని, డెల్టా ప్రాంతాలలో మురుగు పారుదల సౌకర్యాలు చేస్తే ఎంతో పంట గడ్డింప బడుతుందని, తెలియ జేశారు.

శ్రీ రామచంద్రరావు దేశపాండే (స్వతంత్ర పార్టీ) పాచెంపాడు ప్రాజెక్టు విషయమై ప్రభుత్వం తగు శ్రద్ధ వహించ నందుకు తమ విచారాన్ని వ్యక్తం చేశారు. పడిపోయిన విద్యాప్రమాణాల పునరుద్ధరణకు గట్టి చర్య తీసుకోవాలన్నారు.

శ్రీ పాప శరమన్న (కమ్యూ) ఆహార పదార్థాలు, నిత్య జీవితావసర వస్తువులు ప్రజలకు సక్రమంగా అంద జేయడములో ప్రభుత్వం విఫలమైనదని ఖండించారు. ముస్లిం వాక్ఫ్ బోర్డు వ్యవహారాలు తృప్తి కరంగా లేవని, ఆ భూములు నిధులు సక్రమంగా వినియోగం అయ్యేట్లు చూడాలని కోరారు.

శ్రీ కొత్తపల్లి నరసయ్య (కాం) ఆంధ్రలో ఉక్కు కర్మాగారము, గోదావరిపై రైలు రోడ్డు వంతెన సిద్ధించి నందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి 'ఆంధ్ర ప్రభ' బిరుదును తాము ప్రసాదిస్తున్నామని, విశాఖలో ఉక్కు కర్మాగారము రావడంలో ఉక్కు మంత్రి, ముఖ్యమంత్రి కృషి ప్రశంసనీయమని చెప్పారు. ఐదేళ్ల క్రితం పడిపోయిన సంకిలి వంతెన ఇంకా పూర్తిగా నిర్మాణం గాక పోవడము శోచనీయమని గుంటకల్లు, వాల్తేరు శాఖలను కొత్త రైల్వే మండలంలో చేర్చాలని, చెప్పారు. హరిజనులకు ఇళ్లకు దీపాలు పెట్టుకుంటే సగము రేటు పుచ్చుకోవాలని కోరారు.

కృష్ణలంకలో మున్సిపల్ హైస్కూలు ఏర్పాటుకు నిర్ణయం

విజయవాడ, ఆగస్టు 2 : పురపాలకసంఘం వారు కృష్ణలంకలో ఒక హైస్కూలు పెడుతున్నారు. విజయవాడలో మరో హైస్కూల్య స్థాపించటానికి ప్రభుత్వం పురపాలక సంఘానికి ఆమోదం యిచ్చింది. ఈ హైస్కూలు ఎక్కడ ఏర్పాటు చేయాలి అనే విషయం పురపాలకసంఘ సమావేశంలో చర్చించి, కార్యనిర్వాహకవర్గానికి ఆ విషయం నిర్ణయించటానికి అధికారంయిచ్చింది. ది31-7-65 న కార్యనిర్వాహకవర్గ సమావేశం యీ విషయం చర్చించి కృష్ణలంకలో ఏర్పాటుచేయాలని తీర్మానించింది. కృష్ణలంకలో పురపాలక సంఘానికి 10 యకరాల స్వంతస్థలం ఉంది. కనీసం 5 యకరాలైనా స్థలం వుండాలని ప్రభుత్వం ఒక షరతు పెట్టింది.

తాత్కాలికంగా షెడ్లన్నవేసి ఒక నెలలోనే ఎక్కడ హైస్కూలు ప్రారంభించాలని చైర్మన్, కార్యదర్శి పట్టుదలగా వున్నారు. అప్పుడే ఆ హైస్కూలుకు ప్రధానోపాధ్యాయుని నియామకంకూడ జరిగింది.

జంటనగరాలలో రేషనింగ్

(1 వ పేజీ తరువాయి)

లేవల్లో పడిపున్నాయని ఆయన అన్నారు.

"గత రెండు ఏళ్ల పగటు సరఫరాపై ఈఏడు సరఫరా ఆధారపడి వుంటుంది."

వ్యవసాయ విచారణ సంఘం

ఆ యా రాష్ట్రాలలో మిగులు తరుగు స్థితిగతులను నిర్ణయించడానికి ఒక వ్యవసాయ విచారణ సంఘం రానున్నదని ఆయన అన్నారు.

మన నాల్గవ ప్రణాళిక ఎట్టిపరిస్థితులలోను 700 కోట్ల రూపాయలకు తగ్గదని కొన్ని చిన్న చిన్న మార్పులు వుండవచ్చునని, కొన్ని వస్తువుల విషయంలో దక్షిణ రాష్ట్రాలలో ఒకే పద్ధతి వుండటం అవసరమని, 5 వ ప్రణాళికవరకు కొత్తవస్తువులు భరించక తప్పదని, అయితే భూమిపై ఇంకా వస్తు వేయడానికి వీలులేదని, అమ్మకంవస్తు కూడా కొంచెం ఇంచుమించు అంతేనని ముఖ్య మంత్రి చెప్పారు.

ఉక్కుమిల్లు మనకు రాగలదని విశ్వసిస్తున్నామని అన్నారు.

మంత్రివర్గ విస్తరణ గురించి మంత్రుల శాఖల గురించి అడిగిన ప్రశ్నలకు ముఖ్య మంత్రి ఏ సమాధానం చెప్పలేదు.

ముఖ్యమంత్రి కొంచెంసేపు శాసనమండలిలో కూర్చున్నతరువాత, అనారోగ్యపరిస్థితిలో వున్న శ్రీ సుందరయ్యను పరామర్శించడానికి వెళ్లారు.

కచ్ ఒప్పందానికి నిరసనగా ఎస్. ఎస్. పి. ప్రదర్శనలు

పార్టీ ప్రముఖులతోసహా పెక్కుమంది అరెస్టు

ఇండోర్, ఆగస్టు 2 :

కచ్ పోరు విరమణ ఒప్పందానికి వ్యతిరేకంగా సంయుక్త సోషలిస్టుపార్టి ఆదేశాన్ని అనుసరించి ఉత్తర హిందూస్థాన మంతటా ప్రదర్శనలు, హర్తాళ్ళు జరిగాయి పెక్కుచోట్ల అరెస్టులు కూడా జరిగినట్లు, ప్రదర్శకులు హింసాకాండకు దిగినట్లు కూడా వార్తలు వచ్చాయి.

ఇండోర్‌నగరంలో ప్రదర్శనలు హింసారూపం దాల్చాయి, నగరంలోని వివిధ ప్రాంతాలలో ప్రదర్శకులు రాళ్లు రువ్వటం సాగించటంవల్ల, ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, ఒక హెడ్ కాన్‌స్టేబుల్‌తో సహా మొత్తం తొమ్మిదిమంది గాయపడ్డారు.

కాన్సాలిడేషన్‌లో సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులుగా ఉన్న ఇద్దరితోసహా 44 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

నగరమంతా సమ్మె జరిపి 'ఇండోర్ బంద్' అమలు చేయవలసినదిగా ఎస్. ఎస్.పి. ఆదేశించింది.

ప్రదర్శనలు శాంతియుతంగా కొనసాగుతుండగా నగర కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ రూరూరూరియా అకస్మాత్ జోక్యంవల్ల పరిస్థితి విషమించిందని, ఎస్.ఎస్.పి. ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది. అరెస్టయినవారిని విడుదల చేయాలంనీ, 144 సెక్షన్ ఎత్తివేయాలనీ అందులో కోరారు.

నగరంలో పరిస్థితి ప్రస్తుతం ప్రశాంతంగానే ఉన్నదని ప్రభుత్వ పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

జనసంఘం, అకాలీదళ్, ఫార్వర్డ్‌బ్లాక్, రిపబ్లికన్, పార్టీల నాయకులుకూడా న్యూఢిల్లీలో ఎస్.ఎస్.పి. ఆదేశానుసారం ఏర్పాటైన బహిరంగసభలో పాల్గొన్నారు.

కచ్ ఒప్పందం భారత ప్రజలకు ఆమోదయోగ్యంకాదనీ, దానిని తిరస్కరించాలనీ, తెలియజేస్తూ సభలో ఒక తీర్మానం ఆమోదించబడింది.

ట్రిబ్యునల్ నిర్ణయం శిరోధార్యమన్నారనీ ఆ ట్రిబ్యునల్ పాకిస్తాన్ కోరుతూన్న3,500 చదరపు మైళ్లు భూభాగాన్ని ఆ దేశానికి ఇచ్చివేస్తే భారతప్రభుత్వం దానికి అంగీకరించవలసి వస్తుందని, దీనివలన్ ఒప్పందంలోని షరతులు ఎంత ప్రమాదకరముగా ఉన్నవో అర్థమవుతున్నదని ఎస్.ఎస్.పి. ప్రధాన కార్యదర్శి శ్రీ నారాయణ అన్నారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రముఖుల అరెస్టు

సంయుక్త సోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ధనిక్ లాల్ మండల్‌తో సహా మొత్తం 14 మంది ఎస్. ఎస్. పి కార్యకర్త

(మిగతా 4 వ పేజీలో)

'ప్రతి వాయిదా తీర్మానంపై చర్చను కోరవలదు'

సభ్యులకు శాసనసభ సభాపతి విజ్ఞప్తి

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2: ప్రతివాయిదా తీర్మానం మీద చర్చకు పట్టుబట్టవలదని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసన సభలో సభ్యులను కోరారు.

"ఈ విషయంలో నా విచక్షణాధికారాన్ని వినియోగించుకోనీండి. ప్రజాపనుల దృష్టిలో ప్రాముఖ్యం గల తీర్మానం వచ్చినట్లయితే దాని పై చర్చకు అనుమతించడానికి నేను సిద్ధమేనని" ఆయన చెప్పారు.

అయితే ఒక సభ్యుడు ప్రతిపాదించిన వాయిదా తీర్మానం పై చర్చకు అనుమతించకపోయినప్పటికీ, ఆ సభ్యుడు తాను చెప్పదలుచుకొన్నదేదో చెప్పడానికి అవకాశం ఇవ్వాలన్న అభిప్రాయంతో సభాపతి ఏకీభవించారు. కాని ఇదే సమయంలో సభ్యులు తమ బాధ్యతను గుర్తెరిగి , వాయిదాతీర్మానాలను ప్రతిపాదించేటప్పుడు తగు జాగ్రత్తగా వ్యవహరించగలరని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

శాసనసభ సమావేశం జరుగుతూండగా ప్రతి విషయం అత్యవసరమైనది, ముఖ్యమైనది అనే అభిప్రాయం సభ్యులకు ఉన్నట్లు తోస్తున్నదని , అందుచేత నా విచక్షణాజ్ఞానాన్ని ఉపయోగించనివ్వడం మంచిదని ఆయన అన్నారు.

మొన్న శుక్రవారం నాడు శ్రీ తెన్నేటి విశ్వనాథం సభలో చేసిన సూచనను సభాపతి అన్యాపదేశంగా ప్రస్తావించారు. తీర్మానం ప్రతిపాదకుడు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసుకోవడానికి అవకాశమిచ్చే సత్సంప్రదాయాన్ని ప్రవేశపెట్టాలని శ్రీ తెన్నేటిసూచించడం జరిగింది.

శ్రీ తెన్నేటి నేడు తిరిగి మాట్లాడుతూ సభ్యులు ఎవరూ ఎప్పుడూ తన హక్కులను దుర్వినియోగపరచలేదన్నారు. "సమస్యలు ముఖ్యమైనవని, సత్వరం పరిష్కారంకావలసినవని భావించడం వల్లనే సభ్యులు వాయిదా తీర్మానాలను ప్రతిపాదిస్తున్నారు. మూడు ప్రతిపక్షాల నాయకులు ఒక వాయిదా తీర్మానంపై సంతకాలు చేసినప్పుడు "అది తీవ్రమైనది కాదు అని తోసివేయడానికి వీలు లేదు." అని శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు.

ముగ్గురు నాయకులు సంతకం చేసినంత మాత్రంలో అది తీవ్రమైనది కాబోదని,లేదా సాధారణ సభ్యుడు సంతకం చేస్తే వాయిదా తీర్మానం అంత ముఖ్యమైనది కాదనుకోరాదని సభాపతి అన్నారు.

అయితే ముగ్గురు ప్రతిపక్షాల నాయకులు సంతకం చేసిన ఏ తీర్మానాన్ని అయినా తాము అన్నివిధాలా పరిశీలన జరుపుతామని ఆయన చెప్పారు.

భూటాన్ రాజుపై హత్యా ప్రయత్నం

12 మంది అరెస్టు

గాంగ్‌టక్, ఆగస్ట్ 2 : గత శనివారంనాటి రాత్రి భూటాన్‌రాజు జిగ్మీదోర్జీ వాంగ్‌ఛుక్‌పై జరిగిన హత్యాప్రయత్నం సందర్భంగా 12 మందిని అరెస్టు చేసినట్లు ఇక్కడి అధికారులకు అందిన వార్తలద్వారా తెలిసింది.

ఈ సంఘటనకు సంబంధించి యింకా యీ క్రింది వివరాలు కూడా తెలిశాయి.

పారోనదీపాసగల కీచూ సంఘారామం వద్ద నిర్మించిన ఒక గుడారంలో భూటాన్ రాజు పేకాట ఆడుకుంటున్నారు. దీనికి ఆయన కొనియున్న గుడారంలోని స్థానాలగదికి ఆయన రాత్రి సుమారు 9 గంటలకు వెళ్లారు. అప్పుడాయన ఒకవిధమైన ధ్వని విని, అనుమానం కలిగి బయటికి లోనికి చూచారు. వెంటనే ఎవరో వ్యక్తి ఆయనపై కాల్పులుజరిపి, ఒక చేతిబాంబును విసిరి వేశాడు. అయితే భూటాన్‌రాజు సమయస్ఫూర్తిగా వెంటనే బోర్లాపడుకొనడంవల్ల ఆయనకు దెబ్బలేమీ తగలలేదు.

భూటాన్‌రాణి తన కుమార్తెతోకలిసి నేటి ఉదయం కాలింపాంగ్‌నుంచి పారోకు బయలుదేరి వెళ్లినట్లు తెలిసింది.

సిక్కింరాజు సందేశం

ఈ హత్యాప్రయత్నానికి తాము దిగ్భ్రాంతి చెందినట్లు భూటాన్‌రాజుకు సిక్కిం మహారాజు పాల్డెన్ తొండప్ నంగ్యాల్ పంపిన సందేశంలో పేర్కొన్నారు.

ఖుద్దూస్ నగరానికి నీటిసప్లయి ప్రారంభం

1000 గాలన్ల టాంకు నిర్మాణం

విజయవాడ, ఆగస్టు 2 : ఖుద్దూస్‌నగరంలో పురపాలకసంఘంవారు 6 కొళాయిలతో సహా నిర్మించిన 1000 గాలన్ల నీళ్ల టాంకును యీ సాయంకాలం పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ ప్రారంభోత్సవం చేశారు.

రైల్వేవారి మెయిన్లులో నుంచి నీరు తీసుకొని యిక్కడ నివసిస్తున్న పేదప్రజలకు నీరు సప్లయి చేస్తున్నామని యీ కృషి ఫలించటానికి ముఖ్యంగా డా. కె. ఎల్. రావు కారకులు అన్నారు. దగ్గిరలో మరో ప్రాంతంలోకూడ యిటువంటిదే మరోటాంకు త్వరలో నిర్మిస్తామని ఆయన ప్రకటించారు.

సభకు అధ్యక్షత వహించిన పురపాలకసంఘ కార్యదర్శి శ్రీ బి. రవీంద్రనాథ్ పరిశుభ్రం చేయని నీరుమాత్రమే ప్రస్తుతం సప్లయి చేయగలిగామని, పురపాలకసంఘంవారు క్లోరిన్ కలిపి కొంత జాగ్రత్త తీసుకున్నా ప్రజలు కూడా శ్

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ శు॥ పంచమి 1965 సం॥ ఆగస్టు 3 మంగళవారం మంగళి నక్షత్రము: రా. 4—12; మిత్ర: రా. 7—7; వర్జ్యం: రా. 12—18 మొదలు 2—25 వరకు.

1965 సం. ఆగస్టు 4 బుధవారం బుధి నక్షత్రము: తె. 3—33; స్థిర: రా. 7—20; వర్జ్యం రా. 1—7 మొదలు 2—46 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర దుష్ప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ శు॥ పంచమి మంగళవారం

సమిష్టి ప్రకటన - వియత్నాం సమస్య

—:o:—

యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో, భారత ప్రధాని శ్రీ శాస్త్రి జారీచేసిన సమిష్టి ప్రకటనలో ఇతరమైన బహు విషయాలతో బాటు వియత్నాం సమస్య కూడా ప్రస్తావించబడింది. ఇప్పుడు ప్రపంచాన్ని వేధిస్తున్న సమస్యలలో ఇది ప్రధానమైనది గనుక, ఈ ప్రస్తావన ఇందులో జరగడం ఉచితంగా వుంది. అయితే ఇందులో ఒక్క లోపం వుంది. వియత్నాంలో శాంతి సాధనకు, స్థాపనకు ఎవరి అవరోధం ఎక్కువగా వుంది? ప్రకటన తీరు చూస్తే అమెరికాదీద పెద్ద భారం విధింపని, అవతలి పక్షాన్ని లేక పక్షాలను గూర్చి అంతగా ప్రస్తావించకపోవడం, వియత్నాం సమస్యను సమితికి నివేదించడానికి అమెరికా చూపుతున్న సంసిద్ధతను గమనించకపోవడము. ఇవి మాత్రం లోపాలని చెప్పక తప్పదు.

అంతేగాక ఇంతవరకు వియత్నాంలో శాంతి సాధనకు విబంధ రాజ్యాలేమి, భారత దేశం యేమి, కామన్‌వెల్త్ ప్రధానుల సభవారు యేమి చేసిన సూచనలు, ప్రతిపాదనల పట్ల అమెరికా తన సామరస్య సానుకూల వైఖరిని ప్రదర్శించి వున్న విషయాన్ని ఎవరన్నా కాదంటారా? చైనా, ఉత్తర వియత్నాంలు ఆ సర్వ ప్రయత్నాలను తిరస్కరించడమేగాక, కూటనీతిగా జమకట్టి వ్యవహరిస్తూ వుండటాన్ని కాదంటారా? ఈ అంశాలు ఈ సమిష్టి ప్రకటనలో ఉదహరింపబడకపోవటాన్ని ఏమనాలి?

వియత్నాం సమస్య శాంతియుతంగా పరిష్కారంఅయ్యేట్లు చూడాలన్న అభిప్రాయం అమెరికాకు లేదని, అమెరికా యుద్ధాన్ని విస్తరించాలని కోరుతున్నదని, కొన్నికొన్ని దేశాలు సాగిస్తున్న ప్రచారాన్ని ఈ పరిస్థితిలో ఏమనాలి? అధ్యక్షుడు శ్రీ జాన్సన్ ఈ సమస్యయొక్క పరిష్కారానికి జేమరతుగా మంతనాలకు దిగడానికి అమెరికా సంసిద్ధతను ఎప్పుడో ప్రకటించి వున్నారు అయితే ఆ షరతులు లేకపోవటంలోనే షరతులను కనిపెట్టి, వియత్నాంలో శాంతి కృషికి భంగం కలిగిస్తున్నవారిని ప్రపంచం అంతా ఖండించవలసిన అవసరం వుంది. ఆ పని దాపరికం లేకుండా మాటలు మర్మం అంటూ జెనీవా పద్ధతి సభతోనే తేలకుండా కూడా జరగవలసి వుంది.

ఈ పబ్లిక్ ప్రకటనలో "ప్రపంచంలో చాలా చోట్ల సర్వ సార్వభౌమాధికారాలు గల రాజ్యాల వ్యవహారాలలో ఇతర దేశాల ప్రమేయం అధికం అవుతూ వుండటాన్ని" గూర్చిన ప్రస్తావన వున్నా, అది విపులమైన అర్థం కలిగి, స్పష్టత లేక, సాధారణత్వ దోషం చేత బాధితం అవుతున్నది.

ఇప్పుడు వియత్నాం వ్యవహారాన్నే తీసుకొని, ఈ మాటలను అనువర్తింప చేస్తే అటు అమెరికా, ఇటు ఉత్తర వియత్నాం మొదలైన దేశాలు దక్షిణ వియత్నాం వ్యవహారంలో జోక్యం చేసుకున్నట్లు అర్థాన్ని కల్పన చేసుకోవచ్చు. కాని అసలు అర్థం అందకుండా పోతున్నది. ఆగ్నేయ ఆసియాలో చైనా విస్తరణ తత్వం ఇక్కడ స్పష్టంగా ఖండించబడటం లేదు. అసలు ఆ విషయమే ప్రస్తావించబడి లేదు. ఇట్లా అసలు విషయాలను దాచి వ్యవహరిస్తూ వున్నందువల్లనే ప్రపంచ రాజకీయాలలో కుళ్ళు పెరిగి పోతున్నది.

వియత్నాంలో చైనా ఎత్తు ఏమిటో అందరికీ తెలుసు. దక్షిణ వియత్నాం నుంచి అమెరికాను వెడల నడిపి, ఆగ్నేయ ఆసియాలో తన దురాక్రమణ యాత్రను నిష్కంటకం చేసుకోవాలన్నది చైనా ఉద్దేశాలలో ఒకటి. అది సాగిరాక పోతే, రష్యా, అమెరికాల మధ్య యుద్ధాన్ని తెచ్చిపెట్టి సర్వ ప్రపంచాన్ని యుద్ధాగ్ని జ్వాలల్లో పడిదోయాలన్నది రెండవ ఉద్దేశం. ఇటువంటి ఎత్తును చైనా క్యూబా సమస్య సమయంలోనే వేసింది. కాని శ్రీ క్రుశ్చెవ్, శ్రీ కెనెడీల రాజకీయ ప్రజ్ఞా విశేషంవల్ల అది తప్పి పోయింది.

ఈ సమస్య వెనుక ఇంతటి జటిలమైన తంత్రం ఇనుడివుంది. ఇది మామూలు ఆలోచనలతో తీరదు. ఒకప్పుడు అనగా శ్రీ కెన్నెడీ చివరి రోజులలో దక్షిణ వియత్నాం నుంచి అమెరికా తన సైనిక సలహా దారులను ఉపసంహరించడం మొదలు పెట్టింది. దాదాపు వెయ్యి, రెండు వేల మంది దాకా ఉపసంహరించడం కూడా జరిగింది. ఆ తర్వాతనే వియత్ కాంగ్ దౌష్ట్యం, ఉత్తర వియత్నాం బౌద్ధత్వం; చైనా కుటిల ప్రోత్సాహం అధికమైనాయి, దురాక్రమణకు గురికాగల పరిస్థితి ఏర్పడింది. అందువల్లనే అధ్యక్షుడు శ్రీ జాన్సన్, ఆ కుటిల నీతిని నిలువరించడానికి పూనుకోవలసి వచ్చింది. స్వంత సైన్యాన్ని కూడా దింపారు; దింపక తప్పలేదు.

అయితే శాంతి అన్వేషణను అయన నిరాకరించలేదు. ఇప్పుడు సమితిని కూడా ఈ విషయంలో ముందుకు వచ్చి కృషి చెయ్యవలసిందిగా కోరారు. భద్రతా మండలికి ఈ వియత్నాం సమస్యను నివేదించడానికి సంసిద్ధతను చూపించారు. చైనా, ఉత్తర వియత్నాం, వియత్ కాంగ్‌లు కూడా ఇటువంటి పద్ధతికి అంగీకరిస్తాయా? కొరియా యుద్ధ సమస్యలో ముందు నిరాకరించి, తర్వాత సమితిని అంగీకరించిన సందర్భం వుంది. ఇది కూడా అట్లా జరిగితే జరగవచ్చు. అప్పుడు జెనీవా పద్ధతి సభతోనే అవసరం లేకుండా పోతుంది. ఈ జెనీవా సభలు 1952 నుంచి జరిగి అసలు సమస్యను పరిష్కరించడానికి బదులు ఎక్కువ సమస్యలను సృష్టించాయి. ఇప్పుడు తిరిగి అటువంటి సభ ఇంకోటిజరిగినా దానివల్ల లాభం వుంటుందని ఎట్లా అనగలం? కాబట్టి ఈ వ్యవహారాన్ని సమితిద్వారా తేల్చడమే యోగ్యమైన పద్ధతిగా కనిపిస్తుంది. చైనా, ఉత్తర వియత్నాంలు ఇందుకు అంగీకరించాయా సరే; లేదా వియత్నాంలో, తద్వారా ఆగ్నేయ ఆసియాలో, అఖిల ప్రపంచంలో ఎవరు శాంతి వాంఛిస్తున్నదీ, ఎవరు వాంఛించక పోతున్నదీ స్పష్టంగా విదితం అవుతుంది.

అమెరికా ప్రయాణం డా. నెవిన్స్ హైదరాబాదులో గోష్ఠిలో పాల్గొన్నారు. చిత్రంలో ఆయన, హైదరాబాదు అమెరికా అధ్యయన కేంద్రం డైరెక్టరు డా. విలియమ్ ముల్డర్, ఉస్మానియా వైస్ ఛాన్సలర్ డా. డి. ఎస్. రెడ్డి వున్నారు.

స్వాతంత్ర్యం అంటే

ప్రొఫెసర్ ఎలెన్ నెవిన్స్ గోష్ఠి

ఎలెన్‌నెవిన్స్ అమెరికన్ చరిత్రకారుడు. ప్రఖ్యాతుడు. ఆయన ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్నారు. మూడువారాలపాటు మనదేశంలో వివిధ పట్టణాలలో ఉపన్యాసాలిస్తారు. ఈ నెల 23,24 లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దక్షిణ భారత చరిత్రకారుల విద్వద్గోష్ఠి జరిగింది. ఆ గోష్ఠికి అధ్యక్షుడ ఆధ్యక్షం వహించారు. అప్పుడు ఆయన్ను ఈ క్రింది ప్రశ్నలు అడిగారు:

అమెరికన్ నాగరికతలోని ప్రధాన సూత్రం ఏది? మొత్తం అమెరికన్ సంస్కృతిని, చరిత్రనూ బంధించే ఒకే ఒక సూత్రం ఏదీనా ఉన్నదా?

ఈ ప్రశ్నలు విన్న తర్వాత ఈ 75 సంవత్సరాల వృద్ధుడు ఎదిగి మేల్కొన్నట్లుగా లేచి తగ్గు స్వరంతో, తూచి మాట్లాడుతూ ఇట్లాజవాబు చెప్పాడు: "ఒకతాత్త్వికత్వం రింకన్ అమెరికన్ లక్ష్యాన్ని రెండు మాటలలో ప్రవచించాడు: "ఎవరి పట్లనూ ద్వేషం లేకుండా అందరి పట్లనూ బాధ్యతలో ఉండు" అని నాడు ఆయన ప్రవచించిన మాటలు నాటి అమెరికాకే కాక నేటి అమెరికాకు కూడా వర్తిస్తాయి. ఈ తత్వం అమెరికన్ సంస్కృతికే కాకుండా గత 200 సంవత్సరాలలో అమెరికన్ ప్రభుత్వ విధానాలకు కూడా ప్రాతి పదిక అయింది.

"మరొక పద్ధతిలో అమెరికన్ ప్రయోగాన్ని వర్ణించవలసి వస్తే మాటల్లో చెప్పాలంటే 'ఒక ప్రమాణం నుంచి మరొక ప్రమాణానికి స్వాతంత్ర్యం విస్తృత మవుతూ వస్తున్నది'. సంపూర్ణ అహింసతో కాకపోయినా, శిక్షాసంతతక్కువ హింసతో సమాజ నిర్మాణానికి జరిగిన యత్నం ఇది. అమెరికన్ చరిత్ర లోని అత్యంత ప్రధానమైన అంశం ఉత్తమ సాంఘిక ప్రయోజనంతో వీలైనంత అధిక్యంగా వ్యక్తి స్వేచ్ఛను మేళవించటం' అని డాక్టర్ నెవిన్స్ చెప్పారు.

డాక్టరు నెవిన్స్ 'అహింస' ను ప్రస్తావించటంతో చర్చ మహాత్మా గాంధి వైపు మళ్లింది. మహాత్మా గాంధి, ఆయన ఆలోచనల ప్రభావం అమెరికా మీద ఎంత వరకు ఉన్నది అన్న ప్రశ్న వచ్చింది.

ఇందుకు ప్రొఫెసర్ నెవిన్స్ చెప్పిన జవాబిది: "మహాత్మా గాంధి అంటే అమెరికాలో ఎంతో అభిమానం కనబడుతుంది. గాంధిజీ భావాలు అమెరికన్ తత్వానికి భిన్నమైనవేమీ కావని నా అభిప్రాయం.

"ప్రపంచంలో ఉద్భవించిన గొప్ప తాత్వికులలో గాంధిజీ ఒకరు. ఆయనసేడు భౌతికంగా మనమధ్య లేక పోవచ్చు. నేడు విభజన వ్యతిరేకంగా మనమాత్మం, సాంఘిక న్యాయం కోసం అమెరికన్ నీగ్రోలు జరుపుతున్న పోరాటంలో గాంధి తత్వం వారికి బాసట అయింది. గాంధి విధానాల వల్లనే నేడు అమెరికన్ నీగ్రోలు దాదాపు తమ లక్ష్యాన్ని చేరుకోగల్గుతున్నారు. అక్రమమైన చట్టాలను శాంతియుతమైన పద్ధతుల ద్వారా ఎదుర్కొంటూ ప్రత్యర్థుల మనస్సులు మార్చగల్గుతున్నారు."

నోబెల్ బహుమాన గ్రహీత డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్‌కు గాంధిజీ ఎట్లగల గాడాభిమానాన్ని గురించి చెబుతూ, డాక్టర్ నెవిన్స్, రెండేళ్ల నాడు వాషింగ్టన్‌లో రింకన్ స్మారక చిహ్నం వరకు సాగిన బ్రహ్మాండమైన నీగ్రోల ప్రదర్శనాన్ని మహాత్మా గాంధి సిద్ధాంతానికి గొప్ప స్మృతి చిహ్నంగా పరిగణించ వలసి ఉన్నది అన్నారు. ప్రదర్శకులు మహాత్ముని ప్రేమ పాత్రమైన రామ్ ధున్ కూడా పాడారు అని చెప్పారు.

అయితే గాంధిజీ ప్రభావం ఒక్క అమెరికన్ నీగ్రోలకు మాత్రమే పరిమితం కాలేదు. అమెరికన్ కార్మికులు కూడా ఆయన సిద్ధాంతం వల్ల ప్రయోజనం పొందుతున్నారు. గాంధి సిద్ధాంతానికి ముందు అమెరికన్ కార్మికుల ఆయుధాలు, సమ్మెలు, ఊరేగింపులు, ప్రదర్శనలు మొదలైన పద్ధతులను అనుసరించే వాళ్లు. కాని, 25— సంవత్సరాల క్రితం తొలిసారిగా కార్మికులు గాంధి విధానాన్ని అనుసరించి, బైటాయింపు' సమ్మెలు ప్రారంభించారు. డెట్రాయిట్ కార్లు కర్మాగారంలో ఈ సమ్మె జరిగింది. ఈ పద్ధతి లాభ దాయకంగా ఉండటంతో అమెరికన్ కార్మికోద్యమంలో 'బైటాయింపు' సత్యాగ్రహాలు సర్వ సాధారణమై పోయినాయి.

స్వేచ్ఛా విధానంలో అమెరికన్ ప్రయోగానికి, బ్రిటన్, భారత్‌ల వంటి దేశాలకు మధ్య గల వ్యత్యాస మేమిటని అడిగి నప్పుడు, అందుకు డాక్టర్ నెవిన్స్ ఇట్లా సమాధానం యిచ్చారు.

"వ్యాయశాస్త్ర రీత్యానూ, రాజ్యాంగ రీత్యానూ అట్టే వ్యత్యాసం లేక పోవచ్చు. సాంఘిక విషయాలలో మాత్రం కొంత వ్యత్యాసం కనబడుతుంది.

"కాయ కష్టం చేయటాన్ని అమెరికాలో గౌరవిస్తారు. దీని ఫలితంగా అక్కడ వ్యక్తుల సాంఘికమైన హెచ్చు తగ్గులు కనబడవు. సాంఘికంగా అందరూ కలసి మెలసి పోతారు. ఆర్థికమైన హెచ్చు తగ్గులు— సాంఘిక జీవితంలో ప్రవేశించవు.

"ఒక్క మాటలో చెప్పాలంటే ఆర్థిక స్థితి ఎలాంటిదైనా, మతం ఏదైనా, కుటుంబము పేరు ప్రతిష్టలు ఎలాంటివైనా సాంఘిక వ్యవహారాలలో వాటి ప్రమేయం ఏమాత్రం ఉండదు".

ఈ విషయంలో అమెరికా విదేశాంగ శాఖ అధికారి డాక్టర్ ఫిలిప్స్ టాల్‌బాట్ గురించి పత్రికలలో పడిన ఒక వార్తను ఉదహరించారు." చంటి వాడికి సుస్తీ చేసినప్పుడు టాల్‌బాట్ దంపతులు దినపత్రికలనుఇంటింటికీ అందించే పార్ట్ టైమ్ పని చేశారు. ఉన్నత అధికారులు సైతం చిన్న చిన్న పనులు చేయటానికి సిగ్గు పడని సమాజాన్ని ఇతర దేశాలలోని సమాజాల కంటే భిన్న మైనదిగా పరిగణించ వలసిందే కదా!"

ఎదుగూ బొదుగూ లేని నిరాయుధీకరణ చర్చలు

జెనీవా, ఆగస్టు 1:

17 రాజ్యాల నిరాయుధీకరణ మహాసభ పరిశీలనలో ఉన్న ముఖ్య సమస్యలపై సత్వర పురోగతిని సాధించే సూచనలేవీ కన్పించడంలేదు.

17 రాజ్యాల నిరాయుధీకరణ చర్చలు మొన్న మంగళవారమునాడు తిరిగి ప్రారంభమైనాయి. అప్పటినుంచి జరిగిన చర్చలు ధోరణిని చూస్తే ప్రాప్తిత్రిని రాజ్యాంతరధ్య ఒక ఒప్పందం త్వరితగతిని కుదిరే సూచన కూడా అగుపించడంలేదు.

రేపు మంగళవారమునాడు సోవియెట్ ప్రతినిధి శ్రీ సమీయాన్‌సరాస్కిన్ చేసే ప్రసంగం తర్వాతకూడా ఒప్పందం అవకాశాలు మెరుగు పడకపోవచ్చునని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

పాశ్చాత్య రాజ్యాల నిరాయుధీకరణ విధానాలను, వియత్నాంలో అమెరికా చర్యను శ్రీ సరాస్కిన్ నిశితంగా విమర్శించవచ్చునట.

నాలుగు రకాల అధికారులు

శాసన మండలిలో డా॥ కనకరాజు అభిప్రాయం

హైదరాబాద్, ఆగస్టు 1 : ప్రభుత్వంలో నాలుగు రకాల అధికారులు ఉన్నారని శాసనమండలి సభ్యుడు డా॥ కనకరాజు పేర్కొన్నారు. పితిహితులైన ఒకరకం అధికారులు తమ క్రిందివారుకూడా అలాగే ఉండాలని కోరతారని, వారే బాగా డబ్బు చేసుకుంటున్నారని డా. కనకరాజు చెప్పారు.

రాష్ట్రంలోని ఆస్పత్రులలో దుర్భర పరిస్థితులను దర్యాప్తు చేసేందుకు ఒక సంఘాన్ని నియమించాలని, మొన్న శాసన మండలిలో శ్రీ ఎస్. రామకృష్ణయ్య ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై డా. కనకరాజు ప్రసంగిస్తూ అధికారులను నాలుగు రకాలుగా వర్గీకరించారు. (1) నీతిగల అధికారులు, క్రిందివారినికూడా నీతితో ఉండాలని కోరేవారు. (2) తాము నీతిగా ఉంటూ తప్పుచేసే కిందివారిని దండించని అధికారులు (3) తాము నీతి బాహ్యంగా ఉంటూ క్రిందివారు నీతివరులుగా ఉండాలని కోరే అధికారులు.

డా. కనకరాజు అనధికార తీర్మానంపై మాట్లాడుతూ కొంతమంది దుర్భరతను పాకు తీసుకుని మొత్తం వైద్యులనే నిందించడం న్యాయంకాదని అన్నారు.

టోక్యో, జూలై 31—వీట్‌నాంగ్ దళాలపై విమానాలు జరపడానికి ఒకేవో స్థావరాన్ని అమెరికా లీజిగి వినియోగించుకొనే అవకాశంలేదని జపాన్ మంత్రివర్గ ప్రధాన కార్యదర్శి శ్రీ టోమిసాబురోప్ సీమాటో నిన్న ఇక్కడ తెలియజేశారు.

మరణించిన యువతికి తిరిగి ప్రాణం

సాన్ ఫ్రాన్సిస్కో, ఆగస్టు 1: 21 సంవత్సరాల వయసుగల ఒక యువతి చనిపోయిన 10 నిముషాలకు తిరిగి బ్రతికింది.

అలెక్సిస్‌పావెల్ అనే యువతికి కారుప్రమాదంలో గుండె తెగి పోయింది. శస్త్ర చికిత్సకు సిద్ధం చేస్తుండగా ఆమె రక్త ప్రసారం ఆగిపోయింది. రక్తం విపరీతంగా స్రవించటం గాయాన్ని కుట్టటం సాధ్యం కాలేదు. వెంటనేడాక్టర్ కొంతసేపు ఆమె గుండెలపిసేసి శస్త్ర చికిత్స చేసి, ఆమెకు తిరిగి ప్రాణం పోశారు.

బ్యాంకు ఉత్సవానికి సిబ్బంది గైర్‌హాజరు

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1—ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకి సిబ్బంది మొన్న జరిగిన బ్యాంకు కొత్త భవనం ప్రారంభోత్సవానికి హాజరు కాలేదు.

ఆ భవనానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

బ్యాంకు యాజమాన్యం వారు ఉద్యోగులకురుపు భత్యాన్ని మూలవేతనంలో విలీనం చేయడానికి, జీవన వ్యయ సూచిక ఆధారంగా కరువు భత్యాన్ని మంజూరు చేయడానికి లోగడ చేసిన తీర్మానాన్ని అమలు జరుపనందుకు నిరసనగా సిబ్బంది ఈ ప్రారంభోత్సవానికి హాజరు కారాదనే నిర్ణయం తీసుకున్నారు.

ఈ తీర్మానాన్ని తర్వాత సవరించినట్లు అది తమకు అభ్యర్థ్యం గొల్పిందని బ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చెప్పారు.

సిబ్బంది తమ యిబ్బందుల గురించి యాజమాన్యం వారి వద్దకు వెళ్లగా వారు సానుభూతి చూపలేదని ప్రధాన కార్యదర్శి ఆరోపించారు.

—:o:—

విల్సన్‌ను హత్య చేస్తామని బెదరింపు

లివర్‌పూల్, జూలై 31 : బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్‌ను హత్య చేస్తామని బెదరించారు. గత 24 గంటలలో ఆయనను ఈ విధంగా బెదిరించడం ఇది రెండవసారి.

ఎస్.ఎస్.పి. ప్రదర్శనలు

(1 వ పేజీ తరువాయి)

ఆరు పోలీసులు, ఒక్ అప్పటి వ్యతిరేక ప్రదర్శనం సందర్భంగా హ్యాపిల్లో లాఠీలు వేశారు.

పార్టీ నాయకుడు ప్రధాన కార్యదర్శి శ్రీ రాజనారాయణ్, సంయుక్త కార్యదర్శి మహారి సమస్తీ అమ్మాల్, ఢిల్లీ శాఖ అధ్యక్షురాలు మహారి రోహిణి మిత్రాలను పోలీసులు బస్టీలోకి లేకుండా ఆ తర్వాత వదిలి వేశారు.

బొంబాయిలో

ఎస్.ఎస్.పి., రైతు కూలీపార్టీ, పబ్లిక్ పార్టీల ఆధ్వర్యాన ఉత్తర బొంబాయిలో జరిగిన బహిరంగసభలో పాల్గొనాలని సభ్యుడు శ్రీ మధులిమాయే ప్రసంగించారు. మహారాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. ఎస్. ధులప్‌కూడా ప్రసంగించారు.

విదేశాలమీద బాగా విపరీతంగా ఆధారపడివున్నందున, వారు చెప్పినట్లు మనం వినవలసి వస్తున్నదని శ్రీ మధులిమాయే అన్నారు.

కాంగ్రెస్‌ప్రభుత్వం లక్ష్య రంగాలలోనూ అపజయం పొందనదని, బ్రిటిష్ పత్రికలకెంగి కాశ్మీరులో మూడవ వంతు భారత భూభాగాన్ని పాకిస్తాన్ ఆక్రమణకింద్కి వదిలివేయనీ, శ్రీ ధులప్ విమర్శించారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ దేశవ్యాప్తంగా హర్తాల్ జరపాలని ఆదేశించినా, మహారాష్ట్ర శాఖ సభలు ఏర్పాటుచేయటానికే నిర్ణయించుకున్నది.

రాజస్థాన్‌లో

కోట, బికనీర్‌లలో సంయుక్త సోషలిస్టుపార్టీ కన్ ఒప్పందానికి వ్యతిరేకంగా పూర్తేంపులు జరిపింది. కన్ ఒప్పందానికి తమ తిరస్కృతి తెలియజేసే ఒక విజ్ఞప్తి పత్రాన్ని బికనీర్ కలెక్టర్లకు సమర్పించారు.

కోటలో పబ్లిక్ పార్తాల్ జరిగింది. జైపూర్‌లో బహిరంగసభ జరిగింది.

అలహాబాద్‌లో

ఒక స్థానిక సినిమాహాలుపై రాళ్లు రువ్వటం సాగించిన దుండగుల గుంపుపై పోలీసులు రెండుసార్లు లాఠీచార్జీ జరిపినా ప్రయోజనం లేకపోగా బాష్పవాయువుప్రయోగించవలసి వచ్చింది.

ఈ సంఘటనలో డిప్యూటీ మేజిస్ట్రేటుతో సహా కొందరు పోలీసులు గాయపడ్డారు.

నిన్న సాయంత్రంవరకూ దాదాపు 30 మంది అరెస్టయినారు.

సంయుక్తసోషలిస్టుపార్టీ అదేశానుసారము, సినిమాహాలులో ప్రదర్శన ఆపివేయమని ప్రదర్శకులు కోరినా, మేనేజిమెంట్ అంగీకరించనందున వారు రాళ్లు రువ్వటం సాగించారని తెలుస్తున్నది.

నగరంలో పెక్కు దుకాణాలు, హోటళ్లు మూసివేయబడినాయి. సైకిలు రిక్షాలు నడవడంలేదు.

జార్ఖండ్‌లో

దేశ సౌభాత్మ్య ప్రతిపత్తిని రక్షించలేక పోయిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించి వేయాలని, సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎమ్ జోషి యిక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ఆగస్టులో పార్లమెంటు సమావేశంప్రారంభమైనాక, తమపార్టీపార్లమెంటుభవనం ముందు కన్ ఒప్పందానికి నిరసనగా ప్రదర్శన జరుపాలనికి నిర్ణయించిందనని ఆయన ప్రకటించారు.

లేఖలు

తిరుపతి యాత్రికులకు మనోరమ టూరిస్టు బస్సు

ఆర్యా,

ఆంధ్ర రాజధాని నగరం హైదరాబాద్‌లో విశాల యాత్రికుల సౌకర్యార్థం "అప్పర్" అనే కొత్త డీలక్స్ బస్సును ప్రవేశపెట్టినప్పుడు అంతకు క్రితం వుండిన "మనోరమ" బస్సును తిరుపతిలో (నిలాస) యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాటు చేయబోతున్నామనే ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన పత్రికలలో నెలవడింది. ఇందుకు చాలా మంది ఆనందించారు. తిరుపతి పవిత్ర దివ్య క్షేత్రమే కాకుండా ఇప్పుడు పరమాత్మక మైన ప్రదేశాలు, మరికొన్ని పుణ్యక్షేత్రాలు ఆంధ్ర కళా నైపుణ్యాన్ని వెదజల్లే ప్రదేశాలు వున్నందున ఈ విధంగా ప్రత్యేకంగా ఒక టూరిస్టు బస్సును ప్రవేశపెట్టినందుకు చాలామంది సంతోషించారు. కాని సంవత్సరానికి పైగా అయినప్పటికీ అలాంటి ఏర్పాట్లు జరగక పోవడము చాలా శోచనీయము. తిరుపతి పరిసర ప్రాంతాలను ఒక రోజులో దర్శించగల విధంగా టూరిస్టు బస్సును ఏర్పాటు చేయుటకు అవకాశాలు పుష్కలంగావున్నాయి. తిరుపతి నుండి చంద్రగిరి కోట, మంగాపురంలోని కళ్యాణ వెంకటేశ్వరస్వామి తరువాత శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతాలు తిరువాపూరులో పద్మావతి దర్శనం, కాళహస్తీలో ఈశ్వరుని దర్శనం, కాళహస్తీలో దుర్గ కొండ, కన్నయ్య కొండ, కాపాగార్డన్ మొదలైన ప్రదేశాలు, వారాయణవనంలోని వెంకటేశ్వరస్వామి జంపాత దృశ్యాలు ఇవన్నీ కలిపి ఇంకా ప్రత్యేకమైన కొన్ని ఏర్పాట్లతో ఒక రోజు పూర్తిగా గడువు తగిన విధంగా సక్కగా ఏర్పాట్లు చేయవచ్చును. కాని ఎంటుకో ఈ పథకం మూల పడింది. దీన్ని మరలా ప్రయోగాత్మకంగా అమలులో పెడితే లాభదాయకమే కాకుండా సాంస్కృతిక వికాసానికి ఎంతో దోహదం చేయగలదు. కనుక ఈ కార్యక్రమం త్వరలో అమలు చేసేందుకు ప్రభుత్వం, దేవస్థానం వారు నిర్ణయాలు చేయగలరని ఆశిస్తున్నాను.

బి. ఎస్. రామారావు
(తిరుపతి)

వేంకటేశుని వజ్రం

ఆర్యా,

జూలై 20వ తేదీ ఆంధ్రపత్రికలో "వేంకటేశుని" వజ్రంహారం అన్న శీర్షిక క్రింద వేంకటేశ్వరస్వామి శంఖు చక్రము నుండి ఒక వజ్రం మకరకంఠి (మకర హస్తము) నుండి ఒక ఎరుపు రత్నము కనపడకుండా పోయినట్లు, అవి పోయిన విషయాన్ని తిరుపతి— తిరుమల దేవస్థానం సేక్రటరీ శ్రీ వి. పి. కుప్పయ్యశెట్టి కనుగొన్నట్లు ప్రచురించ బడినది.

బయటికి కనబడేట్లు పొదిగి నందున తరచు రాళ్లు క్రింద పడిపోతుంటాయి. పడిపోయిన వాటిని వెరికి కనుగొనడం కూడా జరుగుతుంటుంది. పడిపోయినవి కనపడనప్పుడు ఆ రాళ్ల విలువ మొత్తం, ఎవరి సంరక్షణలోనైతే అవి ఉండినవో ఆ అర్చకుల నుండి వసూలు చేయబడుతుంది.

నగల నుండి పైచెప్పిన రెండు రాళ్లు క్రింద పడిపోయి కనిపించని విషయము వాస్తవము. ఈ విషయం తిరుపతి—తిరుమల దేవస్థానం ట్రస్టీ బోర్డు ముందుంచబడినది. బోర్డువారు ఈ విషయాన్ని పరిశీలించి అర్చకుల నుండి ఆ రాళ్ల విలువ రు. 160లు వసూలు చేసేందుకు ఉత్తర్వు చేశారు.

బి. నరసింగరావు.
(తిరుపతి—తిరుమల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు)

* * *

తాళ్లూరు ఆస్పత్రి వ్యవహారం

ఆర్యా,

తాళ్లూరు సమితిలో ప్రజా ద్రవ్యము దుర్వినియోగం అగుచున్నది. తాళ్లూరు, గుంటూరు జిల్లాలో చాలా వెనుకబడిన ప్రాంతం. తాళ్లూరులో వున్న సమితి కేంద్రంలో ఆరు వెలయు క్రితం ఒక ఆస్పత్రిని నిర్మించారు. ఒక ఆయుర్వేదిక్ డాక్టరును కూడా ఏర్పాటు చేసినారు. కాని సమితి కేంద్రమయిన అక్కడ ఆస్పత్రి గాని, డాక్టరుగాని లేరు. డాక్టరును ఏ నెలకానెల జీతాలు మాత్రం బుట్టుచున్నవి. అక్కడ ఆస్పత్రి లేదు. అంతా గాలిలో వ్యవహారం జరిగిపోతోంది. అడిగేవారు లేరు. పంచాయతీ రాజ్యం యిలా ప్రజల డబ్బును దుర్వినియోగం చేస్తోంది. ఈ వ్యవహారమును వెంటనే విచారించి తగిన చర్యలు తీసుకోవలసినదిగా అధికారులను కోరుచున్నాను.

బండ్రెడ్డి వీరయ్య
దేవల్లె తాలూకా.
ఒర్లిపాలెం.

* * *

విజయనగరం రాజమండ్రి ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు

ఆర్యా!

27—7—65తేదీని "ఆంధ్రపత్రిక"లో శ్రీ ధూ. సాంబమూర్తి గారు విజయనగరం—రాజమండ్రి ఎక్స్‌ప్రెస్ బస్ స్టేమింగ్స్ గురించి వ్రాసిన లేఖ చదివిన నాకు చాలా ఆశ్చర్యము కలుగ జేసినది. ఆ బస్సు మధ్యాహ్నం 3 గంటలకు రాజమండ్రి నుండి బయలుదేరి రాత్రి 9—30 గంటలకు విజయనగరం చేరుతుంది. యిప్పుడు అమలులో వున్న స్టేమింగ్స్ ప్రజలకు చాలా అనుకూలముగా వున్నవి. అట్టి అనుకూలముగా వున్న స్టేమింగ్స్ వారెందుకు మార్చమని వ్రాశారో నాకు అర్థము గాకున్నది. రాత్రి 12 గంటల వరకు విజయనగరం సిటీలో భోజన హోటళ్లు తెరిచియే యుందురు. అట్టి పరిస్థితిలో దూర ప్రయాణీకులకు భోజన సదుపాయములు లేవని వ్రాయుట చాలా సత్య దూరమైనదు, హాస్యాస్పదము గావుచున్నది. విజయనగరం నుంచి సిటీలో రాత్రి 9—30 గంటలకు భోజనము దొరకదని వ్రాయుట చరిత్ర ప్రసిద్ధమైన విజయనగరమునకే చాలా అవమానకరము. రాత్రి 10 గంటలకు సినిమాలు విడిచి పెట్టే యీ కాలంలో రాత్రి 9—30 గంటలకు తమ యిళ్లకు వెళ్లుటకు విజయనగరం వాస్తవ్యులకు యేమంత కష్టం కాదు. అదియును గాక మద్రాసు—పావురా మెయిలు, హైదరాబాద్ పూరీ ఎక్స్‌ప్రెస్ అల్రాత రాజమండ్రి నుండి విజయనగరము ఏమీ సరియైన కనెక్షన్లు లేవు. అదంతయు దృష్టిలో వుంచుకొని బస్సు సర్వీసులు యిచ్చి, సరియైన స్టేమింగ్స్ ఏర్పాటు చేసిన స్టేటు ట్రాన్స్‌పోర్టు అధికారి వారి చర్య సమయోచితమైనదు, చాలా విజ్ఞతతో కూడినదై యున్నది. గాన ప్రస్తుతము అమలులో వున్న స్టేమింగ్సును కంటిన్యూ చేయ గలందులకు స్టేటు ట్రాన్స

గుత్త పద్ధతిన ధాన్య సేకరణ: రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛ

పట్టణాలలో రేషనింగ్ అమలుకు ముఖ్యమంత్రుల ఉపసంఘం సిఫార్సుల వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 1: [illegible] రాష్ట్రాలు గుత్తాధికారం తీసుకొనే పద్ధతిని అమలు జరిపే విధానాన్ని రూపొందించే ముఖ్యమంత్రుల ఉప సంఘం మొదట పరిశీలించినదనీ, దీనిపై చర్చ బాగా జరిగిందనీ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఈ పద్ధతితో దేశంలోని మిగులును పూర్తిగా రాష్ట్రాలు తీసికొని, వినియోగదారులకు సమాన ప్రాతిపదికపై పంపిణీ చేస్తాయి. సిద్ధాంత రీత్యా ఇది తప్పని పరిస్థితుల్లో మార్గంగా అంగీకరించినప్పటికీ, దీని ఆచరించడంలో అనేక సమస్యలు ఎదురు కాగలవన్నారు. దేశంలోని మిగులు వంటిని సేకరించగల వ్యవస్థను మొదట నెలకొల్పాలి. తర్వాత దీని పంపిణీకి కూడా వ్యవస్థ కావాలి. మూడవ విషయం ఏమంటే ప్రభుత్వం వద్ద తగిన వనరులు లేకుండా, ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం సాధ్యమే అవుతుంది. అందువల్ల ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ గుత్త వ్యాపార కార్యక్రమాన్ని అమలు చేయడం సాధ్యం కాదని నిర్ణయించారు.

రేషనింగ్‌కు సంబంధించిన నిర్ణయాలను వివరిస్తూ, శ్రీ సుబ్రహ్మణ్యం ఇలా అన్నారు: "దేశంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యా, ప్రజలలో కొనుగోలు శక్తి పెరిగింది. అయితే ఈ కొనుగోలు శక్తి సమానంగా పంపిణీ కాలేదు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలోని ప్రజలలో కొనుగోలు శక్తి పెరిగిందని భావించడం జరిగింది. అందువల్ల ధరలను అదుపులో పెట్టేందుకు పట్టణాలలో నిర్బంధాలు పెడితే సరిపోతుంది.

"రాష్ట్రాల మిగులును, లోటును దృష్టిలో పెట్టుకుని ధరల నిర్ణాయక సంఘం సహాయంతో ప్రణాళిక సంఘం నిర్ణయించాలని అంగీకరించడం జరిగింది. ఆ తరువాత సంభవించే పరిణామాల దృష్ట్యా ఒక రాష్ట్రపు మిగులు లేదా లోటును సవరించవలసి వస్తే, ప్రణాళిక సంఘం నిర్ణయం చేస్తుంది. ఈ నిర్ణయాలకు రాష్ట్రాలు బద్ధమై ఉంటాయి.

"ఏ రాష్ట్రపు కార్యక్రమం తన సేకరణ విధానాన్ని నిర్ణయించుకొంటుంది. అయితే మిగులు రాష్ట్రాలు తమ అవసరాలను, కొనుగోళ్లలో అమ్మకాలను, చట్టబద్ధమైన రేషనింగ్‌కు సరిపోగా ఉండే ధాన్యాలను కేంద్రానికి అప్పగించవలసి ఉంటుంది.

"గుత్త సేకరణ లేదా, గుత్త కొనుగోలు విధానాన్ని ఏ రాష్ట్రమైనా అవలంబిస్తే అందుకయ్యే ఖర్చును ఆ రాష్ట్రమే భరించవలసి ఉంటుంది."

రేషనింగు ప్రవేశ పెట్టడం వల్ల రాష్ట్రాల నుండి లభ్యమయ్యే మిగులు ధాన్యాలు ఎలాంటి దెబ్బ ఉండదని ఒక ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం బదులు చెప్పారు. పైగా అరిక కొనుగోలు శక్తిగల ప్రాంతాలలో నిమ్నయాన్ని పరిమితం చేయడం వల్ల మిగులు ధాన్యాలు ఎక్కువ కావచ్చునన్నారు.

అమరావతిపై ఎలాంటి నిర్బంధాలూ ఉండరాదని సంఘం నిశ్చయించిందని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

కేంద్ర ఆహార సంస్థ పాత్రను గురించి కూడా చర్చ జరిగిందనీ, ఈ సంస్థ కార్యకలాపాలను పెరగాలని అంగీకరించారనీ, దీని పాత్రకు సంబంధించి ఏ రాష్ట్రానికీ రాష్ట్రానికీ ఈ సంస్థతో సంప్రదింపులు జరుపుతుందనీ ఆయన చెప్పారు.

బియ్యం వాడే ప్రాంతాలలో చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశ పెట్టినప్పుడు 8 పౌన్లు బియ్యం ఇవ్వాలన్న ఈ సంఘ సిఫార్సు దృష్ట్యా, కేరళలో రేషన్‌సు పెంచుతారా అని ప్రశ్నించగా, ఆ రాష్ట్రం తోపాటు లాంఛన పూర్వకమైన రేషనింగే లేని, బియ్యం లభ్యం కావడం పై రేషన్‌సు పెంచే విషయం ఆలోచిస్తున్నదనీ అన్నారు.

4 వ ప్రణాళిక లక్ష్యాలు

సాలువ ప్రణాళిక లక్షరుకు వచ్చిందు పైర కోట్ల టన్నులు అదనపు ధాన్యాలను ఉత్పత్తి చేయవలసి ఉన్నదనీ, ఇందులు మేలిరకం వరి, గోధుమ విత్తనాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ప్రస్తుత వరి విత్తనాం పల్ల ఎకరానికి 3 వేల నుంచి 4 వేల పౌనుల ధాన్యం పండుతోంది. ఎకరానికి 8 వేల నుంచి 8500 పౌనుల వరకు రాలుబడి నిచ్చే వరి విత్తనాలను, ఎకరానికి 80 నుంచి 105 మణుగుల వరకు నిచ్చే గోధుమ విత్తనాలను రూపొందించేందుకు పరిశోధన పాటుపడుతోంది అయిన అన్నారు.

మెక్సికో నుంచి దాదాపు మూడు వందల టన్నుల మేలిరకం గోధుమ విత్తనాలను దిగుమతి చేసినట్లు తెలిపారు.

నాల్గవ ప్రణాళిక లక్షరు నాటికి [illegible] మేలిరకం వరివిత్తనాల సాగు 140 లక్షల ఎకరాలకూ, మేలిరకం గోధుమ విత్తనాల సాగు దాదాపు 110 లక్షల ఎకరాలకూ జరిగగలదని [illegible] అన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

మేలిరకం విత్తనాల వాడకంలో పాలు ఎరువులను అధికంగా వినియోగించాలనీ, వ్యవసాయ పరికరాలు మరింత మెరుగైనవి, పంట బీమా అమలు కావాలనీ అయిన అన్నారు. ఇందువల్ల మొత్తం సాగయ్యే భూమిలో దాదాపు 8వ వంతు ఈ పద్ధతి వ్యవసాయంలోనికి రాగలదనీ, దీని వలన 250 లక్షల టన్నుల అదనపు పంట పండగలదనీ అంచనా వేశారు.

వీట్ కాంగ్‌పై అమెరికా యుద్ధ నౌకల కాల్పులు

దానాంగ్, ఆగస్టు 2: తమ ప్రధాన వైమానిక స్థావరం పరిసరాలలోని వీట్ కాంగ్ గెరిల్లాలపై అమెరికన్ సైన్యం నౌకాదళానికి చెందిన విధ్వంసక నౌకలు మరఫిరంగులతో కాల్పులు జరిపాయి.

అమెరికన్ పరిశీలక విమానం వీట్ కాంగ్ గెరిల్లాలు ఆ ప్రదేశంలో ఉన్నట్టు గమనించి తెలియ జేసిన పిమ్మట క్రెయిగ్, స్టీడార్డ్ అనే రెండు విధ్వంసక నౌకలు 5 అంగుళాల పరిమితి గల 75 గుళ్ళను వర్షించాయి. వీట్‌కాంగ్‌కు కలిగిన జనష్టం వివరాలు తెలియ లేదు.

వియత్నాం ఉత్తర తీరంలోని అమెరికన్ వైమానిక బలాల ప్రధాన స్థావరమైన దానాంగ్‌కు 5 మైళ్ల దూరంలోని ప్రదేశంపై ఈ దాడి జరిగింది. 9 వేల మంది అమెరికన్ సైనికులతో సహా దానాంగ్ స్థావరానికి యితర ప్రాంతాలతో సంబంధాలు లేకుండా రోడ్లను, వంతెన లన్నింటిని వీట్‌కాంగ్ గెరిల్లాలు ధ్వంసం చేశారు.

—:o:—

భారత్‌కు అమెరికా సహాయంపట్ల ఆయూబ్ అసూయ

రావల్పిండి, ఆగస్టు 2: ఆసియాలో పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానాలు అన్ని సందర్భాలలో పశ్చిమ రాజ్యాలలోని మిత్రులు సమగ్రంగా అవగాహన చేసుకోకపోవడం శోచనీయమని పాక్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ నిన్న రాత్రి రేడియో ప్రసంగంలో అన్నారు.

స్వాతంత్ర్య సార్వభౌమ్యాల పరిరక్షణకై తమ విదేశాంగ విధానంలో ప్రధానాంశమని ఆయన వివరించారు.

ఆయూబ్‌ఖాన్ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

మిత్రుల పట్ల మా బాధ్యతలను మేము గౌరవ భావంతో పాటిస్తాము. వారు కూడా అలాగే చేస్తారని ఆశిస్తాము. పూర్వం కుదిరిన అంగీకారానికి విరుద్ధంగా, మాతో సంప్రదించకుండా భారత్‌కు అపారంగా సైనిక సహాయాన్ని అందచేయడంతో అమెరికా మన సంబంధాలలో చిక్కులేర్పడినాయి.

ఆ పిమ్మట భారత్‌తో అమెరికా తిర్ణకాలిక ఒప్పందం కుదుర్చుకొని, అపరిమితంగా సైనిక సహాయాన్ని గుప్పిస్తున్నది.

తత్ఫలితంగా మనము గతిలేక ప్రమాదాలను అమెరికాకు వచ్చు చెప్పవచ్చుననే ఉద్దేశంతో యత్నాన్ని కొనసాగించాము.

ఇటీవలి పరిణామాలు మన భయాందోళనలు నిరాధారం కాదని ఋజువు చేశాయి. గత మూడు నెలలో భారత్ తన సైన్యాన్నిటిని మన సరిహద్దులపై సమీకరించింది.

పాకిస్తాన్‌కు సహాయం వాయిదా వేయవలసిందిగా ప్రపంచ బ్యాంకు కోరుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తెలియజేశారు.

ఈ సమస్యపై అమెరికా పార్లమెంటు నిర్ణయం గైకొన లేదనే సాకును పేర్కొనడం జరిగింది. అయితే పార్లమెంటు నిర్ణయం ఇవ్వకపోవడం రీత్యా ఇబ్బందులనేవి భారత్‌కు ముందుగానే సహాయం ప్రకటించే విషయంలో అమెరికా ప్రభుత్వానికి అడ్డంకి కాలేదు.

వారి విషయంలో చూపిన వ్యత్యాసం కుట్టుటంగా కనిపిస్తున్నది. ఆర్థిక సహాయం, రాజకీయ పరిధనత అనే రెండు వేర్వేరు విషయాలనీ, పాకిస్తాన్‌కు కావలసింది మిత్రులే కాని, శత్రువు చేసే ప్రభువులు కాదని నేను స్పష్టీకరించాను.

నేను మీకు తటస్థించిన పరిస్థితిలో అనేకమా ఆఫ్రికాలోని పర్వతమాన దేశాలన్నిటికీ సంబంధించిన సమస్య ఇదే ఉన్నది.

సంపన్న దేశాలు, బడుగు దేశాలకు చేసే ఆర్థిక సహాయం కేవలం ఆర్థిక కారణాలపైనే ఆధారపడి ఉండాలా లేదా అనే ప్రశ్న ఉత్పన్నమైనది.

—:o:—

హైదరాబాద్, ఆగస్టు 2: "విదేశాలలో జీవించడం" అనే ప్రయోగంకింద అమెరికా నుంచి భక్తుడికి వచ్చిన ఒక విద్యార్థుల బృందం భక్తుడి పోయినెలా 29 వ కేంద్ర సమాచారశాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుంది. ఈ బృందంలో ఆరుగురు విద్యార్థినులు, నలుగురు విద్యార్థులు వున్నారు.

ఈ బృందం సభ్యుల చర్యల గురించి, వారు నివసిస్తూన్న సమస్యల గురించి శ్రీమతి గాంధి తెలుసుకొన్నారు.



జూలై 29 వ మద్రాసులో జరిగిన హిందూస్థాన్ వాణిజ్యమండలి 19 వ వార్షిక సమావేశంలో సూతనాధ్యక్షుడు శ్రీ చిదంబరం కామ్‌దార్ ప్రసంగించినప్పటి ఫోటో. అధ్యక్షుని ఎడమవైపున పున్నవారు మద్రాసు పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్.

రాష్ట్ర వార్తలు

రైల్వే రన్నింగు సిబ్బంది బదిలీలు

విజయవాడ డివిజన్ తీర్మానం

విజయవాడ, ఆగస్టు 1: ట్రాఫిక్ రన్నింగు సిబ్బందిని తరచు బదిలీ చేయటం పట్ల ఇటీవల బిట్రగుంటలో సమావేశమైన విజయవాడ డివిజన్ గార్డులు, బ్రేక్ వనివారలు ఇతర రన్నింగు స్టాఫ్ సిబ్బంది సమావేశంలో నిరసన ప్రకటించారు. ఈ సిబ్బంది డివిజనల్ కవున్సిల్ కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ సభ దక్షిణ రైల్వే ఉద్యోగుల సంఘ ఆధ్వర్యాన జరిగింది. 50 మంది సభ్యులు హాజరైనారు.

ఈ సిబ్బందిపట్ల అధికారులు ప్రదర్శిస్తున్న పక్షపాత వైఖరిని అందరు కలసికట్టుగా ఏదుర్కొనాలని అధ్యక్షులు ఉద్బోధించారు.

ఈ సిబ్బందిని తరచు బదిలీచేయటం వల్ల తమ ఉద్యోగ విధి నిర్వహణకు, కుటుంబ జీవితానికి ఇబ్బంది కలుగుతున్నదని, అందువల్ల తరచు బదలాయింపులు మానివేయాలని కోరుతూ తీర్మానించారు.

కొత్త రైల్వేమండలం ఏర్పాటయిన తర్వాత 'ఏ' తరగతి గార్డులకు నివాస కేంద్రం రాజమహేంద్రవరమో, బిట్రగుంటో ఉండాలని, విశాఖపట్టణంగాని, మద్రాసుగాని ఉండకూడదు అని తీర్మానించారు.

బందరు—విజయవాడ మధ్య ఎక్స్‌ప్రెస్ రైళ్లను 'బి' తరగతి గార్డులు నడుపుతున్నారని, అది అన్యాయమని వారిని మాన్పి వారి స్థానే 'ఏ' తరగతి గార్డులను వేయాలని కోరుతూ మరో తీర్మానం చేశారు. కండక్టర్—గార్డు పద్దతికి స్వస్తిచెప్పి వారి విధులను 'ఏ' తరగతి గార్డులకు అప్పజెప్పాలని మరో తీర్మానం చేశారు. సిబ్బందికి తగినంత కిరోసిన్ ఆయిల్ సప్లయి చేయించాలని, బిట్రగుంటలో బ్రేకువనివారికి తగిన వసతిగృహాలు, విజయవాడలో, విశాఖపట్టణంలో రన్నింగు రూంలు సౌకర్యము కలిగించవలని తీర్మానించారు. 1965—66 సంవత్సరానికి శ్రీయుతులు ఎస్. కృష్ణన్ (అధ్యక్షులు) ఎ.సుబ్రహ్మణ్యం, (ఉపాధ్యక్షులు), కె. వెంకటేశ్వరరావు (కార్యదర్శి), జి.సి. బానియన్ (సహాయ కార్యదర్శి), డి. నరసింగరాజు (కోశాధికారి)గా ఎన్నికైనారు.

బిట్రగుంట బ్రాంచికి శ్రీయుతులు ఎ. సుబ్రహ్మణ్యం (అధ్యక్షులు), ఎ. వన్నుగం (కార్యదర్శి), ఎం. వెంకట్రావు (సహాయ కార్యదర్శి), ఎస్.ఎ. ఖాదర్ (కోశాధికారి)గా ఎన్నికైనారు.

—:o:—

ఆర్. టి. సి. ఉద్యోగుల జీతాలు

గుంటూరు డివిజన్ తీర్మానం

గుంటూరు, జూలై 27: ఆంధ్రప్రదేశ్ స్టేటు రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ గుంటూరు డివిజన్ కన్వెన్షన్‌కు అధ్యక్షత వహించిన శ్రీ వేదుల జగన్నాథరావు ఉద్యోగస్తులు కోరుతున్న పెరిగిపోతున్న ధరల ప్రభావాన్ని సంపూర్ణంగా రద్దు చేయుటమే వని పృష్టం చేశారు. ఎప్పుడైనా తాత్కాలికంగా ధరలు పెరిగితే దానికి తగిన భత్యం యివ్వాలి అన్నారు.

ఉపాధ్యక్షులు శ్రీ వి. వి. సీతారామమూర్తి హైదరాబాదు సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను వివరించారు. యీ సంఘంలో మినిస్టీరియల్ ఉద్యోగాలలో అధికభాగం వున్నారని అందువల్ల యీ సంఘాన్ని గుర్తించాలని సంఘ కార్యదర్శి శ్రీ జి. సుబ్బారావు కోరారు. ఈ సంఘం మరి యే యితర సంస్థకు పోటీ సంస్థ కాదు అన్నారు.

మరో ఉపాధ్యక్షులు శ్రీ భాస్కరరావు ఆరిగ్నీ నిర్వాహక కార్యదర్శి శ్రీ టి. పి. విశ్వనాథం కూడ ప్రసంగించారు. జీతపుస్కేళ్లను పునఃవ్యవస్థీకరించేందుకు వెంటనే ఒక వేతన సంఘాన్ని నియమించాల్సిందిగా కార్పొరేషన్సు కోరుతూ తీర్మానించారు.

నూతన సంవత్సరానికి శ్రీయుతులు పి. నాగేశ్వరరావు (ఉపాధ్యక్షులు), పి. పాపారావు (కార్యదర్శి), వి. రాధాకృష్ణమూర్తి (సహాయ కార్యదర్శి(, ఎం. వి. రామమోహనరావు (కోశాధికారి(, ఎస్ ఎస్. రాయుడు, మహమ్మద్ షఫీఉల్లా ఎ. వి. ఎస్. సీతారామయ్య, ఎ. మురళీమోహనరావు, టి. రామచంద్రరావు (సభ్యులు)గా ఎన్నికైనారు. శ్రీ పి. ప్రకాశరావు వందన సమర్పణ చేశారు.

నెహ్రూ స్మారక నిధి

గుంటూరు జిల్లాలో 7 లక్షల రూపాయలు వసూలు

గుంటూరు, జులై 31: గుంటూరు జిల్లాలో ఇంతవరకు జవహర్లాల్ నెహ్రూ స్మారకనిధికి రు. 7,04,139 వసూలు అయిందని జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి ప్రకటించారు. గుంటూరుజిల్లాలో 12 లక్షల రూపాయలు ఈ నిధికి వసూలు చేయాలని నిర్ణయింపబడిందని త్వరలోనే మిగతా మొత్తాన్నికూడా వసూలు చేసేందుకు తీవ్రమైన కృషి జరుగుతోందని వివరించారు. బ్లాకులన్నింటిలో సాచ్నూరు సమితి మొదటి స్థానం అందుకుందని ఆ సమితి రు.30,447 విరాళమిచ్చిందన్నారు. నరసారావుపేట, వేటపాలెం సమితులు రెండవ స్థానం సాధించుకున్నాయనీ, అని ఒక్కొక్కటి రు. రు. 30,000 లు విరాళమిచ్చాయన్నారు.

గొల్లప్రోలులో పశువుల ఆస్పత్రి

కేంద్ర ఉపమంత్రి శ్రీ రాజుచే ప్రారంభోత్సవం

పిఠాపురం, జులై 31— పిఠాపురం తాలూకా గొల్లప్రోలులో పశువుల ఆస్పత్రికి గత 26 వ తేదీన కేంద్ర రక్షణ శాఖ ఉప మంత్రి కర్నూల్ డి. ఎన్. రాజు ప్రారంభోత్సవం చేశారు. గొల్లప్రోలు వాస్తవ్యులు శ్రీ రామిశెట్టి చిట్టయ్య తమ తండ్రి శ్రీ సూర్యారావు జ్ఞాపకార్థం ఈ ఆస్పత్రి నిర్మించారు.

ఈ సందర్భమున జరిగిన సభకు తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎన్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ రావు భావన్న, వెటెరినరీ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ వి. గురుమూర్తిగారలు, శ్రీ రామిశెట్టి చిట్టయ్య వితరణను కొనియాడారు.

గొల్లప్రోలు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పాము సూర్యారావు శ్రీ రాజుగారికి వినతి పత్రం సమర్పించారు. శ్రీ సూర్యారావు వందన సమర్పణ చేశారు.

పంపానదిపై డాము

శంఖవరం సమితి నిర్ణయం

పిఠాపురం, జులై 31—శంఖవరం పంచాయతీ సమితి గత 20 వ తేదీన సమితి అధ్యక్షుడు శ్రీ సోమరవుతు చందుబాబు అధ్యక్షతన సమావేశమై విద్య సెస్సునుంచి 65634 రూపాయలు ప్రజలనుంచి 53,436 రూపాయలు వసూలుచేసి పాఠశాల భవనాలు నిర్మించడానికి తీర్మానించారు.

లక్ష రూపాయల అంచనాలతో పంచాయతీ, సమితి ప్రజల విరాళాలతో రవుతువూడి తోటగుంట రోడ్డు నిర్మించేందుకు నిర్ణయించారు.

ప్రభుత్వ మంజూరుకు లోబడి విరాళాలతో లక్ష రూపాయల అంచనాలతో, రవుతువూడి వద్ద పంపానదిపై డాము నిర్మించడానికి తీర్మానించారు.

నూజివీడు సమితి యువజన కాంగ్రెస్ ఎన్నికలు

నూజివీడు, జులై 31—స్థానిక యువజన కాంగ్రెస్ కార్యాలయంలో నూజివీడు సమితి యువజన కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ దిగువ కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సర్వ శ్రీ కొచ్చర్లకోట వెంకట రామారావు (ప్రధాన కార్యదర్శి) నూకల సత్యనారాయణ, కోవూరు కుటుంబ రావారావు (కార్యదర్శులు) కొండపల్లి రామారావు, వాల్మీకి నారాయణ, దేవినేని నాగభూషణం, అప్పినేని శోభనాచలపతిరావు, మాదల సుబ్బారావు, రామచంద్రపురపు రాధాకృష్ణ, పేకేటి వెంకట చలపతిరావు, రామచంద్రపురపు బలరామయ్య, (సభ్యులు) శ్రీ అబ్దుల్ సత్తార్, శ్రీ అప్పినేని సత్యనారాయణ (జిల్లా సభ్యులు)

—:o:—

జైపూర్, ఆగస్టు 1: రు. 6 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలోని పరిహద్దు జిల్లాలలో 1,606 మైళ్ళు పొడవున రహదారులు నిర్మించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం కొన్ని సంస్థలతో ఒప్పందం జరిగింది.

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు

ప్రజా సోషలిస్టుపార్టీ విధానం

అనంతపురం, జూలై 31: కాంగ్రెసు ఒక రాజకీయ పార్టీగా పోటీచేస్తే ప్రజా సోషలిస్టుపార్టీకూడ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయగలదు" అని ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. రామచంద్రరావు యిక్కడ పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు. కాని కాంగ్రెసు గుంటూరులో మాదిరిగా పొరకమిటీని ఏర్పాటు చేస్తే, ప్రజాసోషలిస్టు పార్టీ తన విధానాన్ని మార్చుకొని వివిధ అభ్యర్థుల యోగ్యతలను పరిశీలించి నిర్ణయించుకుంటుంది.

కొత్త చట్టం ప్రకారం పురపాలక సంఘాలకు, పురపాలక సంఘ అధ్యక్షులకు ఎక్కువ అధికారాలు లభించాయి కాబట్టి పురపాలక సంఘ పరిపాలనలో యిదివరకన్న మంచి అనిపిలిచే సమర్థవంతమైన పరిపాలన వెంకొల్పుటయే ప్రజా సోషలిస్టు పార్టీ ప్రముఖ ఉద్దేశ్యం అని ప్రకటించారు. త్వరలో తాము రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశం జరిపి పురపాలక సంఘ ఎన్నికల విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటాం అన్నారు.

కైకలూరు సమితిలో ఎరువుల సరఫరా

కైకలూరు, జులై 31— కైకలూరు పంచాయతీ సమితి ఒకటవ, ఏడవ స్థాయీ సంఘాల సమావేశం గత 26 వ తేదీన శ్రీ శ్రీ సంబారి వెంకట నరసింహరాజు అధ్యక్షతన జరిగింది. విరివిగా ఎరువులు సరఫరా చేయు పథకం కింద రైతులకు 66 వేల రూపాయల అప్పుగా మంజూరు చేశారు. ఇంతకు పూర్వం జరిగిన సమావేశంలో 50 వేల రూపాయల అప్పులు మంజూరు చేశారు.

సమితిలో సార్వా పంటకుగాను రైతులకు ఎరువుల నిమిత్తం యిప్పటికి మొత్తం 116 వేలు మంజూరు చేయబడినవి.

రమణక్క పేటలో గజదొంగ అరెస్టు

నూజివీడు, జులై 31—నూజివీడు తాలూకా ధర్మాజీగూడెం వాస్తవ్యుడు పేరిచర్ల వెంకటనరసింహారావు అనే గజ దొంగను, నూజివీడు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. రఘుపతి రావు రమణక్కపేటలో అరెస్టు చేశారు.

అరెస్టు కాబడినప్పుడు అతనివద్ద కొంత అక్రమ ఆస్తివున్నట్లు తెలుస్తున్నది. ఈ గజ దొంగకోసం పోలీసులు రెండు సంవత్సరాలుగా గాలిస్తున్నారు.

తణుకులో గీతాపఠనం

తణుకు, జులై 31—ఇక్కడ పురమందిరంలో శ్రీ సెమ్మరాజు రాజారావుగారిచే భగవద్గీతా ప్రవచనం జరిగింది. సభకు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరాం వేదికపై ఆసీనులయ్యారు. కలెక్టరు ప్రసంగిస్తూ ఉపనిషత్తులు, పురాణాలు, భగవద్గీత కార్యాలలో వున్న మాధుర్యాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, సమస్త శాస్త్రాలు తెలుసుకోవాలంటే సంస్కృతం నేర్చుకోవాలని ఉద్బోధించారు. శ్రీ మంచిరాజు సూర్యనారాయణ స్వాగతం చెప్పారు.

(స్వ. వి.)

శ్రీ బోడపాటి రామలింగం మృతి

రాజమండ్రి, ఆగస్టు 1: ప్రముఖ పత్రికా రచయిత, ప్రభాత్ వారపత్రిక సంపాదకుడు శ్రీ బోడపాటి రామలింగం (76) నిన్న సాయంత్రం భక్తుడ తమ స్వగృహంలో ఎరవు సదించారు. ఆయన లోగడ విజయవాడలో దేశసేవ పత్రికకు సంపాదకుడుగా పనిచేశారు. శ్రీ రామలింగంగారు భార్య, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కలరు. శ్రీ రామలింగం మరణవార్త తెలియగానే పట్టణ ప్రముఖులు వారి ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు.

(స్వ. వి.)

లఘు పరిశ్రమల పరిశోధన కేంద్రం

విజయవాడలో ఏర్పాటు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1: కుటీర, లఘు పరిశ్రమల అభివృద్ధిలో సూతన మార్గాలను కనుగొనేందుకు విజయవాడలో ఒక పరిశోధన కేంద్రం స్థాపించారు.

ఈ కేంద్రంలో వాటర్ ప్రూఫ్ పాలిష్‌లు, బ్రష్షులు, పీచుతో తాళ్లు నేయటం మొదలయిన లఘు పరిశ్రమలలో పరిశోధనలు జరుగుతున్నాయి.

—:o:—

సీసంమూసల ఉత్పత్తి పరిశోధన కేంద్రం

రాజమండ్రిలో పని ప్రారంభం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్ట్ 1: సీసం పరిశ్రమలో మూసల ఉత్పత్తిదారులకు సహాయం చేసేందుకు రాజమండ్రిలో ఏర్పాటు చేసిన పరిశోధన కేంద్రం పని ప్రారంభించింది.

ఈ కేంద్రంలో అనేక ఉత్పత్తిదారులు సహాయం పొందుతున్నారని అధికారప్రతినిధి ఒకరు తెలియజేశారు. మేలురకం మూసలను చేయటంలో వివిధ పద్ధతులను యీ కేంద్రం పరిశీలిస్తున్నది.

—:o:—

రైల్వే భద్రతా ప్రదర్శనం

ఆగస్టు 7, 8 తేదీలలో విజయవాడ రైల్వే నాటకశాలలో

విజయవాడ, జులై 30: రైల్వేబోర్డుల కార్యాలయాలలో ఏప్రియల్ నెలలో జరిగిన భారత రైల్వే భద్రతా ప్రదర్శనలు, మండల, డివిజన్ల కార్యాలయాలలోకూడ జరగాలని రైల్వేబోర్డు నిర్ణయించింది. ఈ నిర్ణయం రైల్వేబోర్డు నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారము ఆగస్టు 7, 8 తేదీలలో విజయవాడ రైల్వే ఇన్స్టిట్యూట్ నాటకశాలలో ఈ ప్రదర్శనం జరుగుతుంది. రైల్వే సిబ్బంది, ప్రజల ఉపయోగంకోసం ఆ రోజుల్లో ఉదయం 9 గంటలనుండి రాత్రి 9 గంటల వరకు ఈ ప్రదర్శనం జరుగుతుంది. ప్రమాదాలు, వాటి నివారణకు తీసుకోబడుతున్న చర్యలను వివరిస్తున్న ఫోటోలు, రంగుల ఛార్టులు, మాడల్సు ఇందులో ప్రదర్శింపబడుతాయి.

—:o:—

హోమియో వైద్యం:

తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు విజ్ఞప్తి

కాకినాడ, జూలై 31: హోమియో వైద్యానికి ప్రజాభిమానాన్ని సాధించాలి అని యిక్కడ జిల్లా కలెక్టరు శ్రీ అవదుల్లా సయ్యద్ ఉద్ఘాటించారు. ఇక్కడ జరిగిన హోమియో వైద్యుల సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంలో యీ వైద్య సంఘం ప్రదర్శించిన ప్రత్యేక సంచికను డా. డి. లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. శ్రీ దంటు భాస్కరరావు (ఎం. ఎల్. ఎ.) యీ సమావేశాన్ని ప్రారంభించారు.

—:o:—

"రాజమండ్రికి విమాన సౌకర్యం కల్పించాలి"

రక్షణ శాఖ ఉపమంత్రికి విజ్ఞప్తి

రాజమండ్రి, జులై 29: ఈ రోజు సాయంత్రం భారతప్రభుత్వ రక్షణశాఖ ఉపమంత్రి కర్నూల్ డి.ఎన్. రాజు, ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లును దర్శించినప్పుడు, మిల్లు పాలకవర్గం తరఫున కార్యదర్శి శ్రీ ఆర్. వి. మహేశ్వరి వారికి స్వాగతమిచ్చారు. సబ్ కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్, మునిసిపల్ ప్రత్యేకాధికారి శ్రీ టాకూర్ లాల్, వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ కొత్త రాంబాబుగార్లు ఈ స్వాగతంలో పాల్గొన్నారు.

మిల్లు అభివృద్ధి నిర్మాణముయొక్క ప్రతి రూపమునూ కాగితములపై లిఖించిన వివరాలనూ చూసిన తర్వాత, నిర్మాణములో ఉన్న భవనములను మంత్రికి శ్రీ మహేశ్వరి చూపారు

తర్వాత జరిగిన తేనీటి విందులో శ్రీ మహేశ్వరి మంత్రికి స్వాగత వచనం సమర్పించారు.

ఈ పట్టణానికి, వారానికి మూడుసార్లు విశాఖ—హైదరాబాద్‌ల మధ్య నడిచే విమాన యాన సౌకర్యము ఎంత త్వరలో కలుగజేస్తే పారిశ్రామికులకు అంత సుకరమైన ఏర్పాటు చేసిన వారవుతారనీ, అందుకు కృషి చేయమని శ్రీ మహేశ్వరి అర్థించారు. మంత్రి కర్నల్ రాజు ప్రత్యుత్తరమిస్తూ— సోమానీ నంటి అనుభవజ్ఞులైన పారిశ్రామికవేత్తలు తలచుకుని దీక్షతో కృషిచేస్తే—ఆంధ్ర అతి శీఘ్రకాలంలో పారిశ్రామికంగా ఎంతో పురోగమించగలదనే విశ్వాసం తెలిబుచ్చారు. పేపరు మిల్లు అభివృద్ధి నిర్మాణములు ఎంత సరుకుగా జరుగుతున్నవో చూచితము చాలా ఆనందించామన్నారు.,

ఈ మిల్లు రాజమండ్రికేగాక ఆంధ్రప్రదేశమంతకూ ఎంతో ముఖ్యమైనదని, అభివర్ణించారు.

మిల్లు న్యాయశాస్త్ర సలహాదారు శ్రీ కొల్లూరి సూర్యప్రకాశరావు వందనసమర్పణ చేశారు.

శ్రీ రాజాకు మిల్లువద్ద కారు దిగగానే మట్టిచేసే ఉపరి కార్మికుల నాయకుడు శ్రీ కోసు పిచ్చయ్య జాతీయ కార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ కలబర్గి రామారావుపూల మాలలు వేసి స్వాగతించారు.

చాగలమర్రి గ్రామ పంచాయతీ, (కర్నూలు జిల్లా)

టెండరు నోటీసు

ఈ ది

వియత్నాంయుద్ధంలో జోక్యానికి చైనా సిద్ధం

హాంగ్‌కాంగ్, ఆగస్టు 2:

ఉత్తర వియత్నాం మీదను, చైనా సరిహద్దులకు సమీప ప్రాంతాలలోను బాంబులు వేయడాన్ని బట్టి, పెద్దయెత్తున ప్రాంతీయ యుద్ధం సంభవించడం అనివార్యమనిపిస్తున్నదని చైనా యుద్ధతంత్రి న్యవహారాల ప్రధానాధికారి జనరల్ లో జ్యాచింగ్ నిన్న పేర్కొన్నారు.

సైనిక దినోత్సవం సందర్భంగా జనరల్ లో చేసిన ప్రసంగం విదేశాలను పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

"అమెరికా సైనికుల సంఖ్యను పెంచడాన్ని మేము హర్షిస్తున్నాము. ఎందువల్ల వంటే యుద్ధానికి మూల కారణాన్ని తుడిచిపెట్టవేయడానికి దీని వల్ల మాకు వీలు కలుగుతుంది" అని ఆయన అన్నారు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ అమెరికా దురాక్రమణ చరిత్రలో హేయమైన ఘట్టాన్ని రచిస్తున్నారని, హిట్లర్, ముసోలినీ, టోజోల అడుగు జాడలలో నడుస్తున్నారని ఆయన ఆరోపించారు.

జనరల్ లో చైనా ఉప ప్రధాని గాను, విదేశాంగ మంత్రిగాను కూడా వ్యవహరిస్తున్నారు.

చైనా సైన్యం సంసిద్ధత

పారిస్, ఆగస్టు 2: వియత్నాం ప్రజల కోసం పక్షంలో వియత్నాంలో జోక్యం చేసుకోవడానికి చైనా సైన్యం సిద్ధంగా వున్నదని హనోయ్ లోని చైనా దౌత్య కార్యాలయం సైనిక వ్యవహారాల నిపుణుడు చెన్‌హోహా మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదులు వియత్నాంలో తమ యుద్ధ చర్యలను విస్తరింప జేస్తున్నారని, చైనా సమీపానికి కూడా ఆ చర్యలు విస్తరిస్తున్నవని చెప్పారు.

కళాకారుల ప్రకటన

న్యూయార్క్, ఆగస్టు 1: వియత్నాం విషయంలో అమెరికా అనుసరిస్తున్న వైఖరిని సమర్థిస్తున్నందుకు బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఖండిస్తూ, 36 మంది ప్రముఖ బ్రిటిష్ కళాకారులు వ్రాసిన ఒక సుదీర్ఘమైన లేఖను న్యూయార్క్ టైమ్స్ పత్రిక నిన్న అచ్చివారంవాడు ప్రముఖంగా ప్రకటించింది.

ఈ లేఖపై సంతకం చేసిన వారిలో సర్ అలెక్ గినస్, పీటర్ ఒ టూలే, సర్ కెన్నత్ క్లార్క్, జె. బి. ప్రీస్ట్లీ, బెంజమిన్ బ్రిటెన్ ప్రభృతులు వున్నారు.

సైగాన్, ఆగస్టు 2: సైగాన్ ప్రభుత్వ రక్షణ దళాలను విధ్వంసం చేస్తూ వస్తున్న వీట్‌కాంగ్ దళాలు నిన్న హ్యూ నగరాన్ని దానాంగ్ విమాన స్థావరాన్ని కలిపే రైలు మార్గాన్ని, రహదారిని పేల్చి వేశాయి.

పశ్చిమ గోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ వారిచే నిర్మింపబడిన "కిసాన్ కళా మందిర్"ను పోర్టు ధర్మ సంస్థ నాయకుడు డా. మైల్సు ఈనెల 30వ తేదీన ఆవిష్కరించారు.

ధాన్య రూపంలో చెల్లించే పద్ధతిని రైతులకు అప్పులు

జాతీయ ఆహార సంస పథకం: పశ్చిమ గోదావరిలో అమలుకు ఏర్పాట్లు

(స్వకీయ విలేకరి) ఏలూరు, ఆగస్టు 2:

జాతీయ ఆహార సంస్థవారు ఈ మొదటి పంట తరుణంలో గ్రామీణ పరపతి సంఘాలద్వారా ఒక్కొక్క రైతుకు 10,000 రూ. ల వరకూ అధికోత్పత్తికి అప్పు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారని ఎస్సీమ గోదావరిజిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు ఇక్కడి వెల్లడించారు కిసీసం 50 క్వింటాల్సు ధాన్యం ఇవ్వగల రైతులకు మాత్రమే ఈ ఋణాలు ఇస్తారట.

అయితే ఇలా అప్పు తీసుకొనే రైతు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ధాన్య రూపంగా జాతీయ ఆహార సంస్థకు ఈ అప్పును చెల్లించే షరతుకు అంగీకరించవలసి ఉంటుంది.

పశ్చిమ గోదావరిలో జిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్ వారు నిర్మిస్తున్న ఆధునిక బియ్యపు మిల్లు, రెండు సహకార సంఘాల ఎలవు నిర్వహింపబడుతున్న రెండు బియ్యపు మిల్లులూ కాక, సహకార సంఘాల యాజమ్యం క్రింద గంటకు 1 టన్ను బియ్యం తయారు చేసే శక్తి గల మరో 12 బియ్యపు మిల్లులు స్థాపించేందుకు జిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ కార్యాలయంలో జరిగిన జిల్లాలోని తాలూకా మార్కెటింగ్ సంఘాలు, కొన్ని విశాల సహకార పరపతి సంఘాలు, గ్రామ సహకార సంఘాలు, రూరల్ బ్యాంకుల ప్రతినిధుల సమావేశంలో నిర్ణయించారు.

సమావేశానికి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

శ్రీ సూర్యనారాయణగారు మాట్లాడుతూ దేశంలోని గ్రామసీమలలో సహకార పద్ధతిని, బియ్యపు మిల్లులు స్థాపించ దలిస్తే, వాని నిర్మాణానికి అయ్యే ఖర్చు అంతా తాము విరాళంగా సమకూరుస్తామని జాతీయ సహకార విధానాభివృద్ధి సంస్థ (నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంటు కార్పొరేషన్) వారు రూపొందించిన పథకాన్ని గురించి వివరించారు. సమావేశంలో ఈ క్రింది సహకార సంస్థల తరపున వాటి ప్రక్క పేర్కొనబడిన ప్రదేశాలలో మొదట తెలుపబడిన పథకం క్రింద సహకార పద్ధతిని బియ్యపు మిల్లులు స్థాపించేందుకు నిర్ణయించ బడింది.

(1) ఏలూరు తాలూకా సహకార మార్కెటింగ్ సొసైటీ—ఏలూరు, (2) నిడదవోలు సహకార మార్కెటింగ్ సొసైటీ— నిడదవోలు, (3) భీమడోలు విశాల సహకార పరపతి సంఘం— భీమడోలు, (4) పూళ్ల రూరల్ బ్యాంక్—పూళ్ల, (5) పెనుగొండ సహకార మార్కెటింగ్ సొసైటీ—సిద్ధాంతం, (6) ఆచంట సహకార రూరల్బ్యాంక్—ఆచంట (7) కవిటం రూరల్ బ్యాంక్—కవిటం, (8) లంకల కోడేరు రూరల్ బ్యాంక్—లంకల కోడేరు, (9) పెదపుల్లేరు విశాల సహకార పరపతి సంఘం— పెదపుల్లేరు (10) శృంగ వృక్షం విశాల సహకార పరపతి సంఘం— శృంగ వృక్షం, (11) భీమవరం సహకార మార్కెటింగ్ సొసైటీ— భీమవరం, (12) తణుకు సహకార మార్కెటింగ్ సొసైటీ— తణుకు.

ఈ 12 లోను తణుకు తప్ప ఇతర సంఘాలు ఈ వరకే ఇందుకు సంబంధించి తమ సూచనలను రిజిస్ట్రారు వార్కి పంపారనీ, తణుకు వారు ఈ నెలాఖరులోగా పంపగలరనీ తెలుప బడింది.

ఇవి కాక జిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ వారు ప్రస్తుతం లాడేపల్లి మాడంలో అద్దెకు తీసుకుని పని చేస్తున్న మిల్లును, ఏలూరులో ఒక మిల్లును కొనవలెనని నిర్ణయించి, పై అధికారులకు తెలియపర్చారనీ, దానిమీద కేంద్ర ప్రభుత్వోద్యోగి వచ్చి పరిశీలన చేశారనీ, తాడేపల్లిగూడెంలో ఫెడరేషన్ వలన అధునిక బియ్యపు మిల్లు ఒకటి నిర్మాణంలో వున్నదనా, తాడేపల్లిగూడెం సహకార సంఘం వారిదివరకే లక్కడ మరో మిల్లు నిర్మించ గుమ్తున్నందుకూ క్రొత్తగా కొనవలసిరాకుండదని సూచించ బడింది. కాని, తాడేపల్లిగూడెం కేంద్రంలో, సహకార విధానం కింద, మరో మిల్లును కూడా అవసరం, అవసరం ఉంది కనుక దానిని అంగీకరింపవలసిందిగా కోరబడింది. ఆహార సంస్థ వారి నియమాలకు ఋణసంబంధ పథకం అమలు చేయుటకు, జిల్లాలో రూరల్ బ్యాంకులు, విశాల పరపతి సంఘాలు, తాలూకా సహకార మార్కెటింగ్ సొసైటీలు మొత్తం 32 సంస్థలను ఎన్నిక చేశారు. వీనిలో ఏ విశాల పరపతి సంఘమైనా పని చేయలేక పోతే, ఆ తాలూకా సహకార మార్కెటింగ్ సొసైటీ ఆ పని చేబట్ట వలెనని నిర్ణయించ బడింది. మొత్తం ఈ పని అంతా జిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యాన జరుగుతుంది. ఈ మొదటి పంట తరుణంలో తాలూకా మార్కెటింగ్ సొసైటీలు 3 లక్షల వరకు, విశాల సహకార సంఘాలు 1 లక్ష వరకు, రూరల్ బ్యాంకులు 2 లక్షల వరకు ఋణం లివ్వడానికి నిర్ణయించబడింది. మొత్తం ఈ తరుణంలో 50 లక్షల వరకూ రైతులకు ఈ విధంగా ఇవ్వడానికి నిర్ణయించ బడింది. ఈ క్రింది సంఘాలను ఎన్నిక చేయడం జరిగింది:

(1) ఎండగండి, (2) ఉండి, (3) ఆకివీడు, (4) కవిటం, (5) ఆచంట, (6) లంకల కోడేరు, (7) దొడ్డిపట్ల, (8) పడమూడి, (9) దాసుళ్ళ కుముదవల్లి, (10) ఉనికిలి, (11) ఆత్తిలి, (12) వేల్పూరు, (13) ఖండవల్లి, (14) పెనుమంట్ర, (15) ఉండ్రాజవరం, (16) చినఎండ్రకొలను, (17) ఆడవికొలను, (18) పడమట నిప్పర్రు, (19) పెద ఎండ్రకొలను (20) మన ఎల్లూరు, (21) కేశవరం, (22) ముదునూరు, (23) పాతుమూరు, (24) కొప్పర్రు, (25) చాటపర్రు, (26) దెందులూరు, (27) భీమడోలు, (28) పూళ్ల సహకార సంఘాలు, (29) ఏలూరు, (30) చేబ్రోలు, (31) తాడేపల్లిగూడెం, (32) తణుకు, (33) భీమవరం సహకార మార్కెటింగ్ సంఘాలు.

కిసాన్ కళా మందిర్ ప్రారంభోత్సవం

పశ్చిమగోదావరిజిల్లా సహకారమార్కెటింగ్ ఫెడరేషన్ వారిచే, వారి కొత్త గోదాముల పై భాగంలో నిర్మింపబడిన మనిశాలమైన 'కిసాన్ కళామందిర్' సభా మందిరాన్ని ఈ సాయంకాలం, భారతదేశంలోని ఫోర్టు ధర్మ సంస్థ నాయకులు డా. మైల్సుచే ఆవిష్కరింప బడింది. సమావేశానికి శ్రీ అల్లూరి బాపిరాజు, ఎం. ఎల్. ఏ అధ్యక్షత వహించారు.

పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ప్రసంగిస్తూ, భారత దేశంలోని ఆహార పరిస్థితిని చక్కబర్చే నిమిత్తం, ఫోర్టు ధర్మసంస్థ వారనేక పథకాలు రూపొందించడమేకాక, వానికయ్యే అత్యధిక వ్యయాన్ని లాభే భరించి, ఆ పథకాలు అమలు జరిపించేందు కనువయిన పాంచేతిక నిపుణుల సహాయం లభింపజేసి, అనేక విధాల సహాయపడుచున్నారని అన్నారు. ఈ సంస్థవారు నిర్వహిస్తున్న సాంద్ర వ్యవసాయ పథకం వలన రైతులు అధునిక, అభివృద్ధికర, వ్యవసాయ విధానాలను అవలంబించి పెట్టుబడి పేరుకొన్ని తద్వారా అధికోత్పత్తిని అధికం చేయడం, తమ ఆర్థిక పరిస్థితి మెరుగు చేసుకోవడం జరుగుచున్నది. 1961లో 2600 టన్నుల రసాయనిక ఎరువులు వాడిన పశ్చిమ గోదావరి రైతు 1965 నాటికి 55600 టన్నుల ఎరువు వాడేటంటే వారిలో ఈ విషయమై పెంపొందిన ఆసక్తి తెలియ పరుస్తోంది అన్నారు. శ్రీ మైల్సును ఆవిష్కరణోత్సవం జరపమన్నారు.

శ్రీ మైల్సు ఈ కిసాన్ కళా మందిరం గోదావరి రైతులు అధునిక వ్యవసాయ విజ్ఞానం ఇతోధికంగా సంపాదించి తద్వారా వ్యవసాయాభివృద్ధికి, దేశక్షేమానికి పాటు పడేట్లు ప్రోత్సాహమిచ్చుగాక! అని రైతులకు అంకితం చేస్తున్నామన్నారు.

చాలా కాలము రైతులకు పరపతి సౌకర్యము మాత్రమే కల్పిస్తున్న సహకార సంఘాలు, భారతదేశం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములై నేడు రైతు అవసరాలన్నింటినీ, ఎరువులు, విత్తనములు, పనిముట్లు వ్యవసాయ రక్షణ పాషధములు మొదలైనవి వారి కందించడం, వారి ఉత్పత్తి లాభకరమగు విధంగా అమ్మిపెట్టడం, వారి కవసరమగు బీటాపనర వస్తువులను సరసమైన ధరల కందుబాటు చేయడం చేస్తూ, విస్తృతాత్మకమైన రీతిని అభివృద్ధి చెందాయి అన్నారు.

శ్రీ అల్లూరి బాపిరాజుగారు మాట్లాడుతూ ఈ రోజులలో అనాలోచితముగా వ్యక్తులపైనా, సంస్థలపైనా అభాండాలు, ఆధారం లేని అపవాదులు వేసే దురదృష్టమైన అలవాటు వ్యాపిస్తోందన్నారు. ఈ అపవాదులు వేసేవారు తమ ఆరోపణలను వ్యక్తులపైన చేస్తే వానిని విచారించ వచ్చును. గాని ఈలా చేసే ధైర్యంలేక, ప్రజా సేవ చేస్తున్న సంస్థలపై అపవాదులు వేయడం తగదనని అన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరాం మాట్లాడుతూ ఫెడరేషన్‌వారు చేస్తున్న సేవను ప్రశంసించారు. ఫెడరేషన్ వ్యవహారాలలో లోపాలున్నాయని పరిపత్తు సమావేశములోను, ఇతరత్రా వినవస్తోంది. లోపాలున్న మాట నిజమే. లేవని ఎవరూ అనడంలేదు. లోపాలున్న సంగతి వాకు తెలుసు; ఫెడరేషన్ అధికార్లకూ తెలుసును. అందరమూ ఆ లోపాలు సవరించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాము. ఐనా ఇక్కడ లోపాలు కొన్ని ఇతర జిల్లాలలో వలె తీవ్రమైనవిగావు. అక్కడ ఫెడరేషన్‌కు—కేంద్ర సహకార బ్యాంకులకూ, ఫెడరేషన్‌కు— ప్రభుత్వానికీ తీవ్రమైన తగాదాలున్నాయి. ఇక్కడ అలాంటి వేవీ లేవు. ఉన్న లోపాలను అందరమూ అంగీకరించి సరి చేయడానికి యత్నిస్తున్నాము.

ఏలూరు హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రికి వచ్చే రోగులకు ఆశ్రయం కల్పించే నిమిత్తం అన్ని వసతులు గల సత్రాన్నొక దాన్ని నిర్మింప చేసే యత్నానికి కూడా ఫెడరేషన్ అధ్యక్షులు పూనుకొన్నారు. ఫెడరేషన్ వారు తమ సంస్థల ద్వారా దానికి కూడా రు 25 వేలు విరాళం ఇవ్వడానికి నిర్ణయించారు. ప్రజలు కూడా సహకరించాలి అన్నారు.

తరువాత శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం గారు ఫోర్టు సంస్థ చేస్తున్న సేవకు కృతజ్ఞత తెలిపారు.

సభానంతరం ఏలూరు కూచిపూడి కళాక్షేత్రం బాలికలు, శ్రీ వేదాంతం ప్రహ్లాద శర్మ ఆధ్వర్యాన నృత్య ప్రదర్శన యిచ్చారు. గుంటూరు యు. ఎస్. ఐ. సి. వారిచేత, రాష్ట్రీయ సమాచారశాఖచేత ఫిలిం ప్రదర్శన జరిగింది.

అనుబంధ కళాశాలల్లో సిబ్బంది వేతనాల పరిశీలన

ఆంధ్ర విశ్వవిద్యాలయంచే సంఘంఏర్పాటు

భీమవరం, ఆగస్టు 1:

అనుబంధ కళాశాలలలోని సిబ్బంది వేతనాలను, ఉద్యోగ పరిస్థితులను పరిశీలించి అవసరమైతే మార్పులను సూచించేందుకు ఆంధ్ర విశ్వ విద్యాలయం సిండికేట్ ఒక ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఈ సంఘానికి గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నరసింహారావు కన్వీనర్, శ్రీ రామకృష్ణప్రసాద్, శ్రీ వద్దేశ్వరశాస్త్రి, డాక్టర్ ఎం. ఎస్. శాస్త్రి ఈ సంఘంలో సభ్యులు.

ఈ సంఘం తొలి సమావేశం ఇటీవల గుంటూరులో జరిగింది. యు. జి. సి. స్కేల్స్ అమలు, తలవు నిబంధనలు, ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు, లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లు, వండిట్స్ హోదాలు ముగ్గురు వాటికి సంబంధించిన వివరాలను కోరి ప్రశ్నావళిని జారీ చేయాలని ఈ సమావేశంలో నిశ్చయించారు.

ఈ ప్రశ్నావళిని త్వరలోనే కళాశాల నిర్వాహకులకు, ఉద్యోగుల సంఘాలకు పంపుతారు. దీనికి ఆగస్టు నెలాఖరులోగా సమాధానాలు పంపవలసి ఉంటుంది.

కొన్ని కేంద్రాలలో ఉద్యోగస్థుల ప్రతినిధులతో సంప్రతింపులు జరపాలని కూడా ఈ సంఘం నిశ్చయించింది.

వివిధ విద్యా సంస్థలలోని పై విషయాలకు సంబంధించి ఉన్న తారతమ్యాలను తొలగించడానికి విశ్వ విద్యాలయం ఈ సంఘాన్ని నియమించింది.

—:o:—

న్యూఢిల్లీ, జూలై 29: దేశరక్షణ నిబంధనల్రీంద అరెస్టు చేయబడిన రాజకీయ వాదుల విషయంలో ప్రభుత్వం సమగ్రమైన సమీక్ష జరిపి, విచారణ లేకుండా అరెస్టు చేయబడినవారందరినీ విడుదల చేయాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త నేడు కోరారు.

ఎరువుల పంపిణీలో ప్రభుత్వజోక్యం ఫలితం

(స్వకీయ విలేకరి)

బందరు, ఆగస్టు 2: ఆంధ్రప్రదేశ్‌లో పంటకు రైతులు అధికంగా ఉపయోగించే 'అమోనియా ఫాస్ఫేటు' ఎరువుల వ్యాపారంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం కల్పించుకున్న ఫలితంగా రాష్ట్రంలో ఈ సరుకు ఉత్పత్తి చేసే 'కోరమండల్ ఫెర్టిలైజర్సు లిమిటెడ్' వారు ప్రభుత్వం అంక్షలు తొలగించనిచో తమ కంపెనీని మూసివేయవలసి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ జేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రస్తుతం వీరి ఫ్యాక్టరీ నిర్మాణంలో కూడా ఉన్నది. వీరు ఉత్పత్తి చేసేది 65 వేల టన్నులు. లోగడ ఈ సంస్థ తమ అమ్మకపు ఏజంట్లయిన ప్యారీ కంపెనీ ద్వారా డీలర్లకు పంపకం చేయటం, రైతులు ఈ వర్తకుల వద్ద కొనటం జరుగుతుండేది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యాపారంపై కొన్ని ఆంక్షలు విధించటంతో ఈ కంపెనీ అమెరికా నుండి ఎరువుల దిగుమతి తగ్గించి వేసిందట. ప్రభుత్వం ఆంక్షలు తొలగించనిచో ప్రస్తుతం తాము నిర్మిస్తున్న ఫ్యాక్టరీ నిర్మాణం కూడా నిలిపి వేస్తామని ప్రభుత్వానికి తెలియ చేసిందట. దానిమీదట ప్రభుత్వం జూలై 2వ తేదీన మామూలు పద్ధతిలో టన్నుకు రు 12లు (లోగడ టన్నుకు రు. 23—50) పెంచి అమ్మకానికి అనుమతించి, తిరిగి 10 రోజులోనే కొత్తగా కొన్ని సరళులు విధిస్తూ ఉత్తర్వులు పంపినట్లు తెలుస్తున్నది.

ఆ ఉత్తర్వులో (1) కంపెనీ అమోనియా ఫాస్ఫేటు డీలర్లకు పంపకం చేస్తే, ఆ సరుకు వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే పర్మిటు దారులకే ఆ డీలరు అమ్మాలని. (2) కంపెనీ ఈ సరుకు పంపకం నిమిత్తం తయారు చేసే డీలర్ల జాబితా, వ్యవసాయ శాఖ డైరెక్టరుకు పంపి, వారు అవునరద్దైతే చేసే మార్పుల ప్రకారం పంపాలని, (3) 51 కిలోల బస్తా రు 32—40 లకు మించి అమ్మరాదని అందులో పేర్కొన్నదట. (ప్రస్తుతం ఈ కంపెనీ డీలర్సుకు రు 31—40కు సరఫరా చేస్తున్నది. గోడవున అద్దె 50 పై, వర్తకుడు 50 పై. లాభముతో అమ్మాలని నిర్ణయించే ఉన్నది.)

ఈ విషయంలో ఈ సంస్థ వారికి, ప్రభుత్వమునకు మధ్య విద్వేష అభిప్రాయ భేదాల ఫలితంగా, ఈ కంపెనీ అమెరికాలోని ఇంటర్నేషనల్ మినరల్సు అండ్ కెమికల్స్ కంపెనీ నుండి ఎరువుల దిగుమతి పూర్తిగా నిలిపి వేయటం జరిగిందని తెలుస్తున్నది. దీని ఫలితమే నేడు రాష్ట్రంలో అమోనియా ఫాస్ఫేటు కరువు ఏర్పడినట్లు తెలుస్తున్నది.

లోగడ జరిగిన ఒప్పందం ప్రకారం విదేశాల నుండి 7 వేల టన్నులతో విశాఖపట్నం రేవుకు రాజోవు స్టీమరు సరుకు విడుదల యావత్తూ రాష్ట్ర ప్రభుత్వమే చేయవచ్చని, అయితే నిర్ణీత కాలం ప్రకారం ఈస్టీమరు ఆగస్టులో రావలసియున్నా, బహుశా సెప్టెంబరు ఆఖరు వారములో మాత్రమే వచ్చే అవకాశం ఉన్నదని, అప్పటికి సీజను అయిపోవచ్చని అంటున్నారు.

ఈ అమోనియా ఫాస్ఫేటు విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే డెలివరిఆర్డర్స్ (రైలు రసీదులు) నిరాకరించాలని, తమ అనుమతి లేనిదే ఆలాంటివి తీసుకొనరాదని తమ క్రింది ఉద్యోగులకు ఫ్యాక్టరీ కంపెనీ వారము రోజుల క్రిందనే ఆదేశాలు కూడా పంపటం జరిగినట్లు తెలుస్తున్నది.

విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న ఎరువుల వ్యాపారంలో ఆహార శాఖ అశ్రద్ధ ఫలితంగా ప్రభుత్వం విపరీత నష్టానికి గురి అవుతున్నది. ఈ ఆహార శాఖ అధికారులు, దిగుమ ఏజంట్ల వలకు బడినోసంబు వారి ఇష్టానుసారం వివిధ రేవులకు ఈ స్టీమర్లు రప్పించి దిగుమతి చేసుకోవటం ఇందుకు ఒకకారణం; రెండవది వార్పులో డెలివరి చేసిన సరుకు గోడవున్ను డెలివరి చేసినట్లు వ్రాస్తున్నారట. దీని వలన ప్రతి పంద బస్తాలకు రు 28లు వంతున ప్రభుత్వానికి నష్టం కల్గుతున్నదని, ఈ విషయంలో ఉన్నతాధికారులు శ్రద్ధ చూపడం లేదనే విమర్శ ప్రబలంగా ఉన్నది.

దొరలూ దొంగలే!

ధావే అభిప్రాయం

ఆకోలా, జూలై 31: బాగా డబ్బు, ఆస్తి కూడబెట్టుకున్నవారు సమాజంలో దొంగలను సృష్టించారని, వారిని సహించే వీలులేదని వినోబాభావే నేడు ఇక్కడకు 47 మైళ్ల దూరంలో కరంజా అనేచోట జరిగిన బహిరంగ సభలో చెప్పారు.

"దొంగను జైలుకు పంపడం, ధనికులను గౌరవించడం అనే అవస్థమైన నీతి అంతమొందాలి. దొంగను, దొరను ఉభయుల మంచికొడ్డలు నిర్ణయించేందుకు ఒకేవిధమైన ప్రమాణాలు అనుసరించాలియాలి. మన సమాజంలో లక్షాధికారులు ఉన్నారు. కాని ఇది గర్వించదగిన విషయం కాదు. ఇది అనీతి".

"ధనికులే తారతమ్యాలను సృష్టించారు. కమ్యూనిస్టులను ధనికులకు శత్రువులుగా చిత్రించి ప్రయోజనంలేదు. ధనికులు కమ్యూనిస్టులను నిందించేకంటే తమ విషయం తాము జాగ్రత్త వహించాలి".

"చిన్నవాటిద్వారా పెద్దవాటిని సాధించాలని మహాత్మాగాంధి సిద్ధాంతం, ఆశయమై ఉన్నది. అలాగే చిన్నని వదిలేసి పెద్దవాటిని మనదేశం సాధించాలి. జొన్న దొరకనప్పుడు గోధుమ సేకరించడం యదార్థానికి విరుద్ధం".

ఇండోర్, ఆగస్టు 1: ఇండోర్ పట్టణములో బహిరంగ సభలను, ప్రదర్శనలను, ఊరేగింపులను నిషేధిస్తూ 144 సెక్షన్‌ను ఈ రోజు ఉదయం జిల్లా మేజిస్ట్రేట్ జారీచేశారు.

ఆగస్టు 10 తర్వాత సమ్మె

రాష్ట్ర విద్యుచ్ఛక్తి సిబ్బంది సంఘం నోటీసు

గుంటూరు, జూలై 31: ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి ఉద్యోగుల యూనియన్ ఆగస్టు 10వ తేదీ తరువాత ఏ రోజు అయిన సమ్మె ప్రారంభించ వచ్చునని తెలుస్తున్నది.

కొర్కెల సాధనకు సై విధంగా సమ్మె ప్రారంభించదలచినట్లు యూనియన్ నోటీసు కూడా జారీ చేసినట్లు తెలుస్తున్నది. కరువుభత్యం కలిపే మూల వేతనపు స్కేళ్లను 1961 నవంబర్ 1వ తేదీ నుండి అమలు పరచాలి, 1964 ఏప్రిల్ 1వ తేదీ నుండి కరువుభత్యంలో రు 5లు పెంచింపుగు అమలు జరపాలి, 1964 అక్టోబర్‌లో ఇచ్చిన తాత్కాలిక సహాయాన్ని రు 3ల నుండి రు 5 వరకు పెంచాలని యూనియన్ కోరుతున్నది.

కనిపించుట లేదు

ధూళిపాళ సుబ్బలక్ష్మమ్మ 35 సంవత్సరముల వయసు చలువరంగు 27-7-65వ 3 సం. పిల్లవాడితో యిల్లు వదలివెళ్లినది. జాడ తెలిసినవారు దయచేసి అప్పలబొట్ల రాజమ్మ హోటల్ బాపట్లకు తెలియజేయండి.

ఆంధ్రా యూనివర్సిటి

నోటిఫికేషన్

1965 సెప్టెంబరులో నిర్వహింపబడవలసిన ఈ క్రింది పరీక్షలు వాటి కెదురుగా తెలుపబడిన తేదీలందు ప్రారంభము కాగలవు. ఆయా పరీక్షలకు హాజరగుటకై దరఖాస్తు చేసిన అభ్యర్థులు తాము ఎన్నుకొన్న పరీక్షా కేంద్రములకు పరీక్ష ప్రారంభమునకు మూడు రోజులు ముందుగనే వెళ్లి ఆ కేంద్రములోక్కు చీఫ్ సూపరింటెండెంట్ వారికి తగినటువంటి ఐడెంటిఫికేషన్ సర్టిఫికేట్లు, దాఖలువరచి హాల్ టికెట్లను స్వయముగా పొందవలయును.

మెట్రిక్యులేషన్, ఓరియంటల్ టైటిల్స్ బి. ఏ. OR బి. ఎస్. (OR) బి. కామ్ OR పరీక్షలు	13-9-1965
బి. ఏ; బి. ఎస్; బి. కామ్ (రివైజుడు రెగ్యులేషన్స్) మొదటి సంవత్సరాంతపు పరీక్షలు	6-9-1965
— డిటో — రెండవ సంవత్సరాంతపు పరీక్ష	11-9-1965
ప్రీ యూనివర్సిటీ	13-9-1965
బి. ఏ; బి. ఎస్; బి. కామ్ (మ్యూ రెగులేషన్స్) (బై ఆర్డర్)	6-9-1965

యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు; తే. 28-7-65

పి. వి. వి. శేషగిరి, రిజిస్ట్రార్

వినాయక చవితికి

ఆంధ్రప్రజకు ఆంధ్రపత్రికి ప్రత్యేక కానుక!

ఆంధ్రపత్రిక స్వర్ణోత్సవ సంచిక

అర్ధశతాబ్ది ఆంధ్ర సమగ్ర స్వరూప ప్రతిబింబం

— ముఖ్య ఆకర్షణలు —

★ తివిరి ముఖ చిత్రం
★ 70 ప్రత్యేక వ్యాసాలు
★ 4 త్రివర్ణ చిత్రాలు
★ 40 వ్యంగ్య చిత్రాలు
★ ఇంకా అనేకం.....

నేడే మా మేజంటు వద్ద మీ కాపీ రిజర్వు చేసుకోండి

కాపీ వెల: రు. 5 మాత్రమే

స్థాపితము 1911 ఫోన్: 32128

మా ఖాతాదారులు, డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు, వాడుకదార్లకు

హెచ్చరిక

తేదీ 1-8-1965 నుండి కరీం బీడీలు మరియు కరీం జూనియర్ బీడీలయొక్క అమ్మకపు ధరలు ఈ క్రింది విధముగా మార్పులు చేయబడినవి:



కరీమ్ బీడీలు (కె. బి. పెద్దసైజు)

డిస్ట్రిబ్యూటర్లకు 24,000 బీడీల బస్తా ఒకటికి	రు 180/-
డీలర్లకు 1,000 బీడీలు	రు. 7—60
వాడుకదార్లకు చిల్లర ధరలు 25 బీడీల కట్ట ఒకటికి	రు. 0—21

25 బీడీల కట్ట ఒకటికి 0-21 పైసలకంటె ఎక్కువ చెల్లించవద్దని వాడుకదార్లను కోరుచున్నాము.

కరీమ్ జూనియర్ బీడీలు (కె. జె.)

డిస్ట్రిబ్యూటర్లకు 30,000 బీడీల బస్తా ఒకటికి	రు 172-50
డీలర్లకు 1,000 బీడీలు	రు. 5—85
వాడుకదార్లకు చిల్లర ధరలు 25 బీడీల కట్ట ఒకటికి	రు. 0—16

25 బీడీల కట్ట ఒకటికి 0-16 పైసలకంటె ఎక్కువ చెల్లించవద్దని వాడుకదారులను కోరుచున్నాము.

—: తయారు చేయువారు :—

A. ABDUL KAREEM & CO.,
KAREEM BEEDI FACTORY & PRESS,
MADRAS-21.

డిస్ట్రిబ్యూటర్లు: * తూర్పు గోదావరి జిల్లా:— వి. వి. యస్. మూర్తి & కో., రాజమండ్రి * పశ్చిమ గోదావరి జిల్లా:— మెసర్స్ మా నేపల్లి రంగయ్య-మహమ్మద్ ఫాజర్ & కో., ఏలేశ్వరం. * పార్వతీపురం: చక్కా సూర్యనారాయణ యస్, పార్వతీపురం. * విజయనగరం, అమదాలవలస, బర్హాంపుర్:— పోటీ అబ్దుల్ రహమాన్ పోటీ అబ్దుల్లా. * తిమ్మనచెర్ల:—మెసర్స్ అవ్వా సత్యనారాయణ సెట్టి & బ్రదర్స్ తిమ్మనచెర్ల. * కర్నూలు: కొండతిరుపాలయ్య, కర్నూలు.

నకిలీలు చూచి మోసపోవద్దు

—Paramount

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Rad